సంపుటం 11 సంచిక 12 | రిజిష్టర్ హెచ్.నెం 45 స్థాపితం1925

గోలకొండపత్రిక

15-5-57 హైదరాబాదు గురువారం | సంపాదకుడు: ఎన్.సరోత్తమరెడ్డి ఎం. ఏ. | 4 పేజీలు 7 నయాపైసలు

100862

ఖాన్‌సాహెబ్ హత్య: ఖయ్యూంఖాన్ విచారణ

లాహోర్, మే 14

డా॥ ఖాన్‌సాహెబ్ హత్య కేసువిచారణ సందర్భంగా డి ఐ జి మాలిక్ హబిబుల్లాఖాన్ సమక్షంలో పాక్‌ముస్లింలీగ్ అధ్యక్షుడు ఖాన్ అబ్దుల్ ఖయ్యూంఖాన్ ఈవేళ లాహోర్‌వచ్చారు ఆతనిని పరాభవాలపై విచారించడానికి పిలిపించారో తెలియలేదు ఈ కేసు దర్యాప్తులో అల్లామా ఇనయతుల్లాఖాన్ మష్రుకీని అతని ఐదుగురు ఖాక్సార్ అనుచరుల్ని డిటెన్షన్‌లో ఉంచారు ఖాన్‌సాహెబ్ హత్యకు వారంరోజులు ముందుగా ఖయ్యూంఖాన్ లాహోర్ వచ్చిమష్రుకీతో చర్చలుజరిపాడు ముస్లింలీగ్‌లో ఖాక్సార్ పార్టీ విలీనీకరణకు ఆచర్చల్లో లీగ్ అంగీకరించలేదు

ఒక బాలిక స్వయంవరానికి 26గురుయువకులు

జామ్నగర్, మే 14

గొండాల్ మునిసిపాలిటీ ఏర్పాటుచేసిన ఒక "స్వయంవరానికి" 26 గురు యువకులు హాజరైనారు.

మునిసిపాలిటీ నిర్వహిస్తున్న అనాథాశ్రయంలోని ఒక బాలికకు వరుడు కావాలని ప్రకటించగా వారు వచ్చారు ఆబాలిక ఏ ఏర్పాట్లు లేకుండా అందు ఒక్కనిని ఎంచుకొనగా మిగిలిన వారంతా ఆశ్చర్య చకితులైనారు కాని ఈఎంపికకు అవసరమైన పూర్వరంగం యీవరకే ఏర్పాటైఉందట.

ఎ.ఐ.సి.సి. లోని విమర్శల దృష్ట్యా వర్కింగ్ కమిటీ చర్చలు

కాంగ్రెసుఆదర్శం, ప్రణాళికావిజయంసాధించేందుకు కార్యకర్తలకు శిక్షణ

లోటుపాట్ల సవరణకుగాను దృఢనిర్ణయాలు గైకొనేందుకు సంసిద్ధత

న్యూఢిల్లీ, మే 14

కాంగ్రెసు ఆదర్శమగు సామ్యవాదరీతి సమాజ నిర్మాణ పద్ధతిలోను, ద్వితీయ పంచవర్ష ప్రణాళికను అమలుపరిచే విధానంలోను కార్యకర్తలను సుశిక్షితులను చేసే విషయమయి నేడు కాంగ్రెసుకార్యవర్గం చర్చించింది. కాంగ్రెసులోని 'అల్లంమురబ్బా' వర్గంవారు సామ్యవాద లక్ష్యసాధన కిలాంటి శిక్షణను కార్యకర్తలకు అలవర్చాలని సూచించి ఉండడము, ఆ అభిప్రాయాన్ని ప్రధానినెహ్రూ ఎ ఐ. సి సి. సెషన్‌లో ఆమోదించినందున కార్యవర్గం చర్చకు చేపట్టడము కాంగ్రెసులోని సామ్యవాదుల ప్రాధాన్యాన్ని తెలియజేస్తున్నాయి.

ఈవేళ కాంగ్రెసు కార్యవర్గం రెండు పర్యాయాలు సమావేశమై మొత్తం 7 గంటలు చర్చలు జరిపింది దాపరికం లేకుండా ఎ ఐ సి సి సెషన్‌లో జరిగిన తీవ్రవిమర్శలదృష్ట్యా సంస్థాగత వ్యవహారాల మీదనే ఎక్కువశాలం చర్చింపబడినట్లు తెలుస్తున్నది

ఇక కాంగ్రెసులో సంభవిస్తున్న లోపాలనుగురించి నేడు చర్చించిన కార్యవర్గం వాటిని తొలగించే మార్గాలను అందు కవసరమయిన చర్యలను గూర్చి రేపు నిర్ణయాలు గైకొంటుంది

ఎ ఐ సి. సి లో మూడు గంటల పాటు చర్చింపబడిన జాతీయైక్యత-మత తత్వం విషయాన్నికూడా రేపు వర్కింగ్ కమిటీ చర్చించ వచ్చు

ప్రతిమండల కాంగ్రెసు కమిటీకి ఒక కనీస కార్యక్రమాన్ని నిర్దిష్టపరిచి వాటిద్వారా పి. సి. సి లు, మంత్రివర్గాలతో సాన్నిహిత్యం ఏర్పరచుకొనే అంశముకూడా నేడు చర్చించబడింది. మంత్రివర్గాలు డి సి సి ల మీద అధికారం చెలాయిస్తున్నట్లు ఎ ఐ సి సి లో విమర్శలు వచ్చిన విషయం పాఠకులెరిగినదే

స్థానికంగా ప్రజల కష్టనిష్ఠురాల్ని సత్వరం పరిష్కరించేసమస్యను కూడా కార్యవర్గం చర్చించింది

ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికను గురించిన పద్ధతుల్ని కార్యవర్గం పునః పరిశీలించింది ప్రధానినెహ్రూకూడా చర్చలలో పాల్గొన్నారు

ఎన్నికలు ఆధారంగా కాంగ్రెసు కార్యవర్గాన్ని పునర్నిర్మించే సమస్య చర్చకువచ్చింది అని ప్రశ్నించగా ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీమన్నారాయణ మాటిమాటికీ నిబంధనావళి సవరణ విషయం చేపట్టజాలమనీ నిబంధనావళిని సవరించినంత మాత్రాన మార్పులు రాజాలవనీ అన్నారు

(యు పి ఐ)

కేంద్ర విద్యాశాఖ పునర్నిర్మాణం

8 విభాగాలుగా విభజన

న్యూఢిల్లీ, మే 14

కేంద్ర విద్యాశాఖ పునర్నిర్మాణం పూర్తయింది ఈ కొత్తపద్ధతిని విద్యాశాఖ రేపటినుండి పనిచేస్తుంది

మునుపటి విద్యా శాస్త్రీయ పరిశోధనల శాఖను విభజించడం వలన విద్యాశాఖ పునర్నిర్మాణం అవసరమయింది విద్యాశాఖను సహేతుకప్రాతిపదికపై పునర్నిర్మించడంలో విద్యాశాఖమంత్రి డా॥ కె ఎల్ శ్రీమాలి చాలశ్రద్ధ తీసుకున్నారు.

పునర్నిర్మింపబడిన విద్యాశాఖలో 8 డివిజన్‌లుంటాయి (1) ఎలిమెంటరీ బేసిక్ విద్య (2) సెకండరీ విద్య (3) ఉన్నతవిద్య, యునెస్కో (4) హిందీ (5) సాంఘికవిద్య, సంఘ సంక్షేమం (6) టెక్నికల్ ఎడ్యుకేషన్, రిక్రియేషన్ (7) స్కాలర్ షిప్పులు (8) పరిపాలన

ఒక్క పరిపాలనా విభాగం తప్ప మిగిలినవన్నీ ఒక్కొక్క డిప్యూటీ విద్యాసలహాదారు అధీనంలో ఉంటవి

విద్యాశాఖకు శ్రీ కె జి సయిదియన్ కార్యదర్శిగా, శ్రీ పి ఎన్ కృపాల్ సంయుక్త కార్యదర్శిగా ఉంటారు ఒక సీనియర్ ఐ.సి యస్. ఆఫీసర్ త్వరలో నియమింపబడమన్నారని తెలుస్తున్నది ఈ యనను సంయుక్త విద్యాసలహాదారుగా ఉంచుతారు

పిల్లలులేక పొరుగింటిపిల్ల హత్య

న్యూఢిల్లీ, మే 14

గురుచరణ్‌సింగ్ అనేవాని భార్య సుశీలకార్ తాను పొరిగింటివారి ఐదేండ్ల బాలికను చంపివేసినట్లు నేడు మేజిస్ట్రేటు కోర్టులో అంగీకరించినది

ఆబాలికను గతమంగళవారంనాడు సర్దార్ జంగ్‌కు తీసుకొని వెళ్ళి అక్కడినుండి కుతుబ్‌కు వెళ్ళి దానిపైనుండి సుశీలకార్ క్రిందికి త్రోసివేసింది

ఐదుమాసాలక్రితం తన ఏకైక శిశువు చనిపోయినప్పటినుండి మనస్సు బాగా లేదని ఆమెఅన్నది

పితృ హత్య

యువతికి మరణ శిక్ష

బిజాపూర్, మే 14

తల్లిని హత్యచేసిన భాగవ్వ అనే యువతికి బిజాపూర్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి మరణ శిక్షనువిధించారు

1957 జూన్‌లో అల్లయ్య మదివలయ్య మాతాపతి అనే జామఖండి తాలూకా సాసాలట్టి గ్రామస్తుని ఆయన కుమార్తె భాగవ్వ గొడ్డలితో హత్యచేసినట్లు ప్రాసిక్యూషన్ కథనం

భాగవ్వతల్లి ఈరవ్వ! సోదరుడు గిర్మాలయ్యలకు కూడ జడ్జి యావజ్జీవ కారాగార శిక్ష, ఆరు నెలల కఠిన శిక్ష విధించారు

భాగవ్వ, ఈరవ్వ వ్యభిచార జీవితాన్ని గడుపుతుండటానికి అతడు అభ్యంతరం తెలుపగా అందరూ కలసి అతనిని చంపివేయాలనికుట్రపన్నారు

దేశీయ ఉత్పత్తులను పెంపొందించాలి

అడ్మిరల్ కటారీ ప్రసంగం

న్యూఢిల్లీ, మే 14

అన్ని రంగాలలోనూ సొమ్మును పొదుపుగావెచ్చిస్తూ, దేశంలో ఉత్పత్తి అవుతున్న సరుకులనే హెచ్చుగా వాడుకచేస్తూ,విదేశమారకద్రవ్యాన్ని ఆదాచేయాలని నౌకాసిబ్బందిప్రధాని, వైస్ అడ్మిరల్ రామదాస్ కటారీ యీ ఉదయం యిక్కడ నౌకాదళ ప్రధాన కార్యాలయంలో ఉన్న తోటి ఉద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు

ఈసమావేశం మూడురోజులపాటు జరుగుతుంది నౌకాశాఖ నిర్వహణ వ్యవహారాలను గురించి యీ సమావేశంలో ఉన్న తోటి ఉద్యోగులు చర్చలు జరుపుతారు

కారు బోల్తాపడగా ముగ్గురికి గాయాలు

హైదరాబాద్, మే 14

కరీంనగరుకు ఆరుమైళ్ల దూరంలోగల మానకొండూర్ గ్రామం వద్ద నిన్న సాయంత్రం జరిగిన ఒక మోటారు ప్రమాదంలో కరీంనగరం ప్రాంతీయ ట్రాన్సుపోర్టు ఆఫీసర్ శ్రీ భానుమూర్తికి మరిముగ్గురికి తీవ్రమయిన గాయాలు తగిలినవి.

శ్రీ భానుమూర్తి తన కుటుంబాన్ని తీసుకొని రావడానికై ఎవరినో కారు అడిగి ముగ్గురుమిత్రులతో జాజీపేటకు బయలుదేరారు ఆ కారు ఒకతూముకు గుద్దుకొని తిరగబడింది.

గాయపడినవారిని ఆసుపత్రిలో చేర్చారు అక్కడవారు కోలుకొంటున్నారు

అరెస్టు అయిన ఒరిస్సా నాయకుల విడుదల

పోలీసులు ఛార్జిషీట్‌ను దాఖలు చేయలేకపోయినందుకు

కటక్, మే 14

మోహన్ నాయక్ అనే కాంగ్రెసు శాసనసభ్యునినిర్బంధించారనే నేరంపై అరెస్టు చేయబడిన కాలహండి మహారాజ ప్రతాపకేసరిదేవ్, ఎంపి మరి నలుగురిని విడుదల చేయవలసిందిగా ఖుర్దా సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ కొట్రేజా నేడు ఉత్తర్వు చేశారు

పోలీసులు 15 రోజుల గడువులో వారిపై ఛార్జిషీటును సమర్పించలేకపోయినందుననే విడుదలకు ఉత్తర్వు చేయబడింది మరో పదిరోజుల గడువు యివ్వాల్సిందిగా పోలీసులు కోరగా మేజిస్ట్రేటు అంగీకరించలేదు

మిగిలిన నలుగురు ఉదిత్ ప్రతాప్ శేఖర్ దేవ్, ఎం.ఎల్ ఏ మాజీ ఉపమంత్రి అనూప్‌సింగ్ దేవ్, శ్రీసుందమణిపట్నే, గణతంత్ర పరిషత్తు ప్రధాన కార్యదర్శి

బేటియావద్ద కాందిశీకులపై పోలీసు కాల్పుల్లో ఐదుగురి మృతి

పాట్నా, మే 14

తూర్పుపాకిస్తాన్‌నుండివచ్చిన కాందిశీకులకు పునరావాసం కల్పించిన బేటియావద్దనిన్న 5వేలమందికాందిశీకులుచేరి ప్రదర్శనలుజర్పగాపోలీసులుపదహారు రౌండ్లు కాల్పులుజరిపిన ఫలితముగా ఐదుగురు చనిపోవడం, చాలమంది గాయపడటం జరిగింది గాయపడ్డవారిని ఆసుపత్రికి తొనిపోనివ్వకుండా కాందిశీకులే వెంట తీసుకుపోయారు. ఉదయం 9మంది కాందిశీక నాయకుల్ని అరెస్టుచేయడంతో యీ కాందిశీకులు ప్రదర్శనలు ప్రారంభించారు 144వ సెక్షన్ విధింపబడింది. పోలీసులురాగా ప్రదర్శకులు వారిపై రాళ్ళురువ్వారు కాందిశీకులు బ్లాకు సూపరింటెండెంటును నిర్బంధించిపోలీసులు అడిగినా విడుదల చేయలేదు, డిప్యూటీ పోలీసుసూపరింటెండెంటుకు యీకల్లోలంలో గాయాలు తగిలినవి, ఇద్దరుప్రదేయివర్గులుకూడాగాయపడ్డారు.

ఆ తరువాత పోలీసులు లాఠీఛార్జి జరిపినా, బాష్పవాయు ప్రయోగం జరిపినా ప్రయోజనం కలుగకుంటే కాల్పులు జరిపారు.

సాంకేతిక శిక్షణ ప్రమాణాలు పెంపొందాలి

శ్రీ గుల్జారీలాల్ నందా ఉద్బోధ

న్యూఢిల్లీ, మే 14

దేశంలో పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాలు శీఘ్రగతిని కొనసాగుతున్నందున, సాంకేతికరంగంలో శిక్షణ ప్రమాణాలు పెంపొందవలసి ఉన్నదని కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా యీవాళ యిక్కడ వృత్తి శిక్షణ జాతీయ సంస్థ సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు

శిక్షణ ప్రమాణాల పెంపొందినట్లయితేనే, అభివృద్ధి కార్యక్రమాలు చురుకుగాసాగి, ఉత్పత్తి హెచ్చడానికి దోహదమవుతుందనీ శ్రీ నందా అన్నారు.

ఇదివరకు తలపెట్టిన దానికంటే ఎక్కువగా దేశంలో సాంకేతిక శిక్షణ సౌకర్యాలను పెంపుచేయవలసి ఉందని కూడా ఆయనన్నారు

ఆంధ్రప్రదేశ్ కిసాన్ సభ తొలి వార్షికోత్సవం

మే 28 నుండి వైరాలో

ఖమ్మం, మే 14

ఆంధ్రప్రదేశ్ కిసాన్ సభ తొలి వార్షికోత్సవం మే 28 నుండి మూడు రోజులపాటు వైరాలో జరుగుతుంది మాజీ శాసన సభ్యుడు శ్రీ కొండశోలు వెంకయ్య అధ్యక్షుడుగా ఆహ్వాన సంఘం ఏర్పడింది మహాసభను ప్రారంభించవలసిందిగాఆహ్వాన సంఘం కేరళ ముఖ్యమంత్రి నంబూద్రిపాద్‌ను కోరింది శ్రీ ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి అధ్యక్షత వహిస్తారు

రాష్ట్రమంతటినుండి సుమారు 400 మంది ప్రతినిధులు వస్తారట శ్రీ రావి నారాయణరెడ్డి, తిరుల నాగిరెడ్డి, ఎం ప్రసాదరావు ప్రభృతులు ప్రసంగిస్తారు

మహాసభవద్ద ప్రదర్శనాన్ని తెరవడానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ అంగీకరించినది

ఆంధ్రప్రదేశ్ కిసాన్ సభ కేంద్రస్థానం హైదరాబాద్‌నుండి వైరాకు తరలించబడుతుంది

తంగనపాడ్, వెంకటపాలెంలో గ్రామ కిసాన్ కాంగ్రెసు కమిటీలు ఏర్పాటయినవి

రెండో ప్రణాళికలో చిన్న తరహా పరిశ్రమలు తగ్గించబడవు

కేంద్రం హామీ ఇచ్చినట్లు రాష్ట్రమంత్రి శ్రీ అనగాని భగవంతరావు వివరణ

హైదరాబాద్, మే 12

ఒకవేళ ద్వితీయ ప్రణాళికలో చేర్చబడిన కొన్ని స్కీములు తగ్గించబడవలసి వచ్చినా చిన్నతరహా పరిశ్రమలకు చెందిన స్కీములు ఏవీ తగ్గింప బడవనీ వాటికి కావలసిన విదేశీ ద్రవ్యాన్ని కూడా కేంద్రం అందుబాటులోఉంచగలదనీ నేడు విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రమంత్రి శ్రీ అనగాని భగవంతరావు పేర్కొన్నారు.

చేనేత, ఖద్దరు రంగాలతో పాటు చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి అనువుగా పథకాల్ని అమలు జరుపడానికే రాష్ట్రప్రభుత్వం కృషిచేస్తున్నదని శ్రీ భగవంతరావు అన్నారు

ఒకపక్షం రోజుల్లో ఆంధ్ర ప్రాంతానికి సంబంధించి ఖద్దరు గ్రామ పరిశ్రమల స్టాట్యుటరీ బోర్డు నిరాటంకానికి చెందిన బిల్లు ప్రచురింప బడుతుందని కూడా ఆయన చెప్పారు తెలంగాణ ప్రాంతానికి ఒక స్టాట్యూటరీ బోర్డు పనిచేస్తున్నందున, ప్రస్తుతం తలపెట్టే బోర్డు ఆంధ్ర ప్రాంతానికే పనిచేస్తుంది వెనుకటి హైదరాబాద్ బోర్డుఆస్తి అప్పులు రాష్ట్రాల వారీగా విభజింప బడిన తరువాత దాన్ని రద్దుచేసి ఆంధ్రబోర్డునే విస్తరించ గలరు ఈ బోర్డులో 16 గురు సభ్యులుంటారు, వారిలో 6 గురు అధికారులు

చిన్నతరహా పరిశ్రమలకు కూడా స్టాట్యుటరీ బోర్డు నిర్మాణాన్ని తలపెడుతున్న ట్లాయనసూచించారు లేదా కనీసం సలహా సంఘమైనా పని చేస్తుందని ఆయనఅన్నారు మైసూరులో మే 10తో అంతమయిన చిన్నతరహా పరిశ్రమల కేంద్రబోర్డు సమావేశం నిర్ణయాల ప్రకారం యీ అభిప్రాయాల నాయన వెల్లడించారు

రెండో ప్రణాళికలో చిన్నతరహా పరిశ్రమలపద్దు పేరు మార్చబడదంటూ ఆయన కేంద్రం ఖర్చుచేయదలిచిన 80 కోట్లకు బదులు 60 కోట్లు ఇప్పుడు ఖర్చుచేస్తారనీ కాని రాష్ట్రం 140 కోట్లు ఖర్చుచేస్తుందనీ కాగా మొత్తం 200 కోట్ల పద్దుమారదనీ అన్నారు

గ్రామీణ బ్యాంకుల పద్ధతిపై పరిశ్రమల బ్యాంకుల్ని స్థాపించడంకూడా ఆలోచించవలసి ఉన్నదని శ్రీ భగవంతరావు పేర్కొన్నారు వచ్చే నెలలో ఆయన యీ విషయమై పదరాసు కార్మికమంత్రితో చర్చిస్తారు

లూధియానా, పంజాబుల్లో జరిగినట్లు చిన్నతరహా పరిశ్రమలకు అవసరమైన ముడిపదార్థాలు స్టోరుచేసే కేంద్ర డిపోలు నెలకొల్పబడాలని రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థిస్తున్నట్లు కూడా శ్రీ భగవంతరావు చెప్పారు కాని కేంద్రం యీ డిపోలను రాష్ట్రాధ్యక్షతలమీద ఏర్పాటు చేసుకోవాలని అంటున్నది

చిన్నతరహా పరిశ్రమల కేంద్ర బోర్డు తరువాయి సమావేశం అక్టోబరులో షిల్లాంగులో జరుగుతుంది.

(ఎ ఎన్.ఎస్)

రాజస్థాన్ కాంగ్రెస్ 'శుద్ధ ఉద్యమం'

కాంగ్రెసును పునీతంచేయడానికి ప్రారంభం

జైపూర్, మే 14

అవాంఛనీయమైన శక్తుల నుండి విముక్తిని పొందడానికి రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ ఒకశుద్ధిఉద్యమాన్ని ప్రారంభించినది

కాంగ్రెసుకు వ్యతిరేకంగా పని చేసిన సుమారు వందమంది కాంగ్రెసు వాదులపై క్రమశిక్షణ చర్య వైకొనబడుతుంది

ఫిర్యాదులు నేరిన సుమారు 6 జిల్లా కాంగ్రెసుకమిటీలనురాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ రద్దు చేస్తుందని తెలుస్తున్నది

ఇటీవల ఢిల్లీలో జరిగిన పి సి సి అధ్యక్ష కార్యదర్శుల సమావేశం కాంగ్రెసు సంస్థను పునీతంచేసే కృషికి అత్యంత ప్రోత్సాహాన్ని చ్చినదని రాజస్థాన్ పి సి సి ప్రధాన కార్యదర్శి హరిదేవ్ జోషి అన్నారు.

త్రాచుపాముపై కోతి విజయం

జాగాబంకి, మే 14

మహ్మదాబాద్ గ్రామప్రజలు నిన్న కోతి, త్రాచుపాము యుద్ధాన్ని తిలకించారు

కోతిచెట్టుకొమ్మపై నిద్రిస్తుండగా త్రాచుపాము చెట్టుకుగల రంధ్రంనుండి వచ్చి కోతిని ఎదుర్కొన్నది చాలసేపు సమరం జరిగిన తరువాత కోతి పాము తలను పట్టి చెట్టుకు రాసి చంపివేసింది పాము కోతిని చుట్టివేసింది

వ్యభిచారిణుల పునరుద్ధరణకు గృహం

రాజస్థాన్ ప్రభుత్వంచే ఏర్పాటు

జైపూర్, మే 14

రాజస్థాన్ ప్రభుత్వం వ్యభిచారిణుల పునరుద్ధరణకు ఒక రక్షణ గృహాన్ని ఏర్పాటుచేసింది

రాష్ట్రంలో యిట్టి గృహం యింతవరకూలేదు ఉదయపూర్‌లో నెలకొల్పబడిన ఈ గృహం అందున్నవారికి ఉచితంగా ఆహారం, బట్టయిచ్చి వారికి విద్యా, శిక్షణ సౌకర్యాల్ని కల్గిస్తుంది.

ప్రారంభంలో ఈ గృహానికి రాష్ట్రప్రభుత్వం రు 10 వేలను మంజూరిచేసింది

ఈ పథకం క్రింద ద్వితీయ ప్రణాళికా కాలంలో రాజస్థాన్ అంతటా అనేక జిల్లా రక్షణ గృహాలు నెలకొల్పబడుతాయి.

ఈ గృహంలో ఉండేవారు స్వేచ్ఛగా సమాజంలో తిరుగుతూ ఏదైనా ఉద్యోగాన్ని సంపాదించుకోవచ్చు పనులు దొరికేటట్లు ఆ గృహం కూడా ప్రయత్నిస్తుంది.

ఎగువసభకుకాంగ్రెసు నామినేయన్లు

31 స్థానికాధికారులనియోజకవర్గాలనుండి 21 పేర్లప్రకటన: కాంగ్రెసువారినిగెలిపించాలింది గా పి: సి. సి. అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాద్, మే 14

ఆంధ్ర ప్రదేశ్ ఎగువసభకు స్థానికాధికారుల నియోజకవర్గాలనుండి జరిగే ఎన్నికల్లో కాంగ్రెసు వాదుల్ని గెలిపించవలసిందిగా నేడు రాష్ట్ర పి. సి సి. సి. అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి ఒకవిజ్ఞప్తి ప్రకటన కావించారు.

కేంద్రపార్లమెంటరీబోర్డుఅను మతి పొంది పి సి సి నేడు ఎగువసభకుపోటీ చేసే కాంగ్రెసు అభ్యర్థుల జాబితాను (స్థానికాధికారుల నియోజకవర్గాల నుండి) ప్రకటించింది. ఈ నియోజకవర్గాలు మొత్తం 31 ఉన్నాయి వీటిలో 21 పేర్లు నేడు వెల్లడింపబడ్డాయి సర్కార్లనుండి ఒకపేరు, తెలంగాణ ఉత్తర జోన్‌నుండి ఒకపేరు రేపు ప్రకటింపబడుతాయి

ఎగువ కౌన్సిలుకు అభ్యర్థుల ఎన్నికలో నిజంగా అర్హులైనవారు పలువురు ఉండి ఉండవచ్చునని కాని సీట్ల పరిమితసంఖ్యవల్ల ఎంపికకు అవసరమైన నిబంధనలవల్ల చాలమంది అర్హులకే అభ్యర్థిత్వం లభించకపోయి ఉండవచ్చుననీ కాగా అందరూ క్రీడాస్ఫూర్తితో వేరే భావాలకు తావులేకుండా ఉత్సాహంతో పనిచేసి కాంగ్రెసుఅభ్యర్థుల్ని గెలిపించాలని శ్రీపిడతల రంగారెడ్డి నేడు విజ్ఞప్తి చేశారు. ఇందువల్ల సంస్థ గౌరవప్రతిష్ఠలు నిలవడమే కాక క్రమశిక్షణకూడా పాటించబడినట్లు కాగలదని ఆయన ఉద్బోధించారు

పండిత నెహ్రూ నాయకత్వాన యీనాడు సాగించవలసిఉన్న కృషిలో స్ఫూర్తి, క్రమశిక్షణ, విశ్వాసపాత్రత ఇనుమిక్కిలి అవసరమని శ్రీ రంగారెడ్డి అన్నారు

ఆంధ్రప్రదేశ్ ఎగువసభకు స్థానికాధికారుల నియోజకవర్గాలనుండి ఎన్నికైన కాంగ్రెసు అభ్యర్థుల జాబితా నేడు ప్రకటింపబడింది. అజాబితాఇది

ఉత్తరసర్కార్లు- శ్రీకాకుళం (వైజాగ్ జిల్లాలు ఎ అప్పన్నదొర (వైజాగ్),వరదభావనారాయణరావు (శ్రీకాకుళం), కె. అప్పుడుదొర (వైజాగ్), మధ్యసర్కార్లు-తూర్పుపశ్చిమ గోదావరిజిల్లాలు ఆర్. రామలింగరాజు (తూ గో), వి సత్యనారాయణ (తూ గో), టి వీరభద్రరావు (ప గో), కె వెంకటరామనాయుడు (ప.గో., దక్షిణ సర్కార్లు – కృష్ణా గుంటూరు నెల్లూరుజిల్లాలు బొజ్జా ఆదినారాయణరావు (గుంటూరు), వెనిగళ్ళ సత్యనారాయణ (గుంటూరు), చెన్నుపాటి రామకోటయ్య (కృష్ణ), మాగంటి అంకినీడు(కృష్ణ), పి వీరరాఘవరెడ్డి (నెల్లూరు), రాయలసీమ- కడప కర్నూలు చిత్తూరు అనంతపురం జిల్లాలు పర్చుద్దీన్ (అనంతపురం), జి రామ్మూర్తి (చిత్తూరు), కట్టాఆదికేశవులు నాయుడు(చిత్తూరు), డి పాండురంగారెడ్డి (కర్నూలు), రాజు వెంకటసుబ్బారెడ్డి (కడప), డి. నారాయణరెడ్డి (కడప), దక్షిణ తెలంగాణ-హైదరాబాద్ మెదక్ నల్గొండ ఖమ్మం మహబూబ్‌నగర్ జిల్లాలు. వెంకట నరసింహాచారి (మెదక్), సుబ్రహ్మణ్యం నాయుడు(మహబూబ్‌నగర్ ,కె రామచంద్రారెడ్డి (మహబూబ్‌నగర్), ఎన్. సిద్దారెడ్డి (ఖమ్మం), ఎర్రం సత్యనారాయణ(హైదరాబాదునగరం), యూనస్ సలీం, ఉత్తర తెలంగాణ నిజామాబాదు, ఆదిలాబాదు, కరీంనగర్, వరంగల్ జిల్లాలు. ఇ లక్ష్మారెడ్డి (వరంగల్), వి. తిరుపతిరావు (కరీంనగర్), కె రఘోత్తమరెడ్డి (వరంగల్), మహ్మద్ అరీఫ్ ఖాన్ (ఆదిలాబాదు).

(ఎ ఎన్ ఎస్)

హార్‌స్లే కొండల్లో రాష్ట్రవేసవి కేంద్రం

సహకారమంత్రిచే 10 లక్షలస్కీముతయ్యారీ.

హైదరాబాదు, మే 14

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొట్టమొదట వేసవి విశ్రాంతి కేంద్రంగా త్వరలో చిత్తూరు జిల్లాలోని హార్‌స్లే కొండలు నిర్ణయింపబడగలవని తెలుస్తున్నది సమశీతల వాతావరణంగల యీ కొండల్ని వేసవికేంద్రంగా తయారుచేయడానికి సహకార మంత్రి మెహిదీనవాజ్ జంగ్ 10 లక్షల స్కీమును సిద్ధంచేస్తున్నారు.

ఈ స్కీమును రాష్ట్ర ప్రభుత్వము ఆమోదిస్తే సముద్రమట్టానికి నాలుగువేల అడుగులఎత్తునగల హార్‌స్లేకొండల ప్రదేశం ఆంధ్రప్రదేశ్ వేసవి విశ్రాంతికేంద్రం అవుతుంది ఈ కొండల క్రిందుగా అందుదుమైళ్ళదూరాన గల తిమ్మనగుంట రైలుస్టేషనే యీ వేసవికేంద్రానికి సమీపపురైలుస్టేషన్ కాగలదు.

ఈ మధ్య పర్యటన సందర్భంగా సహకారమంత్రి మెహిదీనవాజ్ జంగ్ ఈప్రాంతాన్ని పరిశీలించారు ఇక్కడ హార్‌స్లేకొండలు చక్కని ఆరోగ్య కేంద్రంగానేకాక సహజ ప్రకృతి సౌందర్య విలసితమయిన ప్రాంతము గనుక యాత్రిక కేంద్రంగా కూడా ఉపయుక్తమవుతాయనీ ఇక్కడ నట్టనడి వేసంగిలో కూడా ఉష్ణోగ్రత 80 లేదా 90డిగ్రీలవరకేఉంటుంది కావున వేసవికేంద్రంగా కూడా పనికి వస్తుందని మంత్రి నిర్ణయించారు

హార్‌స్లే కొండల సమీపములోనే సముద్రమట్టానికి 4700 అడుగుల ఎత్తున 50 ఎకరాలప్రదేశం ఒకటుంది అన్నిదిక్కులా ఎంతో ఆహ్లాదకరమైన దృశ్యాలు కనిపించే ఈసమప్రదేశంలో గవర్నర్ వేసవి మకాం భవనాన్ని, యాత్రికుల్ని ఆకర్షించేందుకు ప్రభుత్వ అతిథిగృహాన్ని నిర్మించే వీలుంది

ఇంజనీర్లు తయారుచేసిన ముసాయిదా అంచనాల ప్రకారం ఈ ప్రదేశానికి నీటిసప్లయి, విద్యుచ్ఛక్తి సప్లయి జరగాలంటే 5 లక్షల రూపాయలు ఖర్చవుతుంది అలాగే రోడ్డు, భవనాల అభివృద్ధికి మరో 5 లక్షలు అవసరం

ఒకప్పుడు జిల్లాకలెక్టరుగా పనిచేసిన డబ్ల్యుడి హార్‌స్లేపేరిట యీ కొండలు పిలువబడుతున్నాయి శతాబ్దము క్రితం అక్కడ హార్‌స్లే వంద ఎకరాల ఎస్టేటును సంపాదించాడు ఆఎస్టేటు— కొన్నిభవనాలు కూడా- 1898లోఒక ప్రయివేటుసంస్థ ద్వారా పర్యటనకు విక్రయింపబడినాయి

మునుపటి సంయుక్త మద్రాసు రాష్ట్ర ప్రభుత్వానికి వేసవి కేంద్రాలుగా కొడైకెనాల్, ఉదకమండలం ఉన్నందున యీ హార్‌స్లే కొండల్ని అభివృద్ధికి తేవాలన్నశ్రద్ధ చూపబడలేదు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత వేసవికేంద్రం అవశ్యకత తెలుస్తున్నది

అల్జీరియా తిరుగుబాటుదారులపై తీవ్ర చర్యలు

ఫ్రాన్సు ప్రతిపాదిత ప్రధాని ప్రకటన

ప్యారిస్, మే 14

ఫ్రాన్సు ప్రతిపాదిత ప్రధాని సి ఫ్లిమ్‌లిన్ అల్జీరియా తిరుగుబాటుదారులపై సైనికచర్యల ఉధృతం చేసి ఈ సమస్యను విజయవంతంగా తుదముట్టించుటకు వాగ్దానం చేశారు ఐతే తిరుగుబాటుదారులు సిద్ధంగాఉన్నచో తాము యుద్ధవిరమణ ప్రతిపాదనల గూర్చి సిద్ధమేనని గూడా తెలిపారు.

ఉర్దూ అభివృద్ధికి అధిక ప్రోత్సాహం

కేంద్ర ప్రభుత్వానికి అభ్యర్థన

జాతీయ రాజధాని మే 14 భారత రాజ్యాంగపు 347 వ ప్రకరణను అనుసరించి గ్యారంటీ ఇవ్వబడిన 14 భాషల అభివృద్ధికి అవసరమైన సహాయాన్ని ఇవ్వవలెననిఇక్కడజరిగినఅఖిలభారతఉర్దూ మహాసభ కేంద్రప్రభుత్వాన్నికోరినది.

ఈ మహాసభ యొక్క మూడవ నాటి సమావేశానికి అధ్యక్షతవహిస్తూ మాస్టర్ తారాసింగ్ ఉర్దూకు పూర్తి రక్షణ, తగు ప్రోత్సాహం ఇవ్వాలని, ఇది దేశపు ముఖ్యభాషలలో ఒకటని అన్నారు

ఉర్దూ భారతదేశంలో జనించిన భాష, రాజ్యాంగం గుర్తించిన పద్నాలుగు భాషలలో ఒకటి దీనికి మాతృదేశంలోనే స్థానం లేదని ఎవరంటారు అని ప్రశ్నించారు

తాడేపల్లిగూడెంలో 110 డిగ్రీల ఉష్ణోగ్రత

తాడేపల్లిగూడెం, మే 14

తాడేపల్లిగూడెంలో ఎండవేడిమి విపరీతంగా ఉన్నది ఉష్ణోగ్రత 110 డిగ్రీలకు పెరిగింది

పెంటపాడులోని పోస్టు గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయుల శిక్షణకోర్సులో శిక్షణను పొందుతున్నవారు చాలా యిబ్బంది పడిపోతున్నారు వారి డ్యూటీ మొత్తంరోజంతా కొనసాగుతున్నది అయితే శిక్షితులు ఉత్సాహముతో తమ శిక్షణను కొనసాగిస్తున్నారు

(ఎ ఎన్.ఎస్.)

శిక్షానంతర సంస్కరణలు, సాంఘిక విజ్ఞానం

ఉత్పత్తి కేంద్రాల స్థాపనకు స్థాయీ సంఘం నియామకం

న్యూఢిల్లీ, మే 14

శిక్షానంతర సంస్కరణలు, సాంఘిక నైతిక పురోభివృద్ధి కార్యక్రమంక్రింద కేంద్రీ సాంఘిక సంక్షేమసంస్థ నెలకొల్పిన కేంద్రాలలో ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పే పథకాన్ని పోత్సహించడానికి భారతప్రభుత్వం ఒక స్థాయీ సంఘాన్ని నెలకొల్పింది. కేంద్రీవాణిజ్య పారిశ్రామికమంత్రిత్వశాఖ యొక్క చిన్నరకంపరిశ్రమలతో సంబంధంవున్న వివిధ సంస్థల ప్రతినిధులతో ఈ సంఘం ఏర్పాటు చేయబడింది.

శ్రీమతి ఇందిరాగాంధీయీసంఘానికి అధ్యక్షురాలు, శ్రీఫ్రాన్ లాల్ కపాడియా శ్రీ యల్.పి. జెయిన్, శ్రీమతి పూపుల్ జయకర్, శ్రీఆర్. యస్. కృష్ణన్. ఆర్థికమంత్రిత్వశాఖ ప్లానింగు కమిషను వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వశాఖ ప్రతినిధులు, డాక్టర్ ఎ.ఎస్. శర్మ, శ్రీ ఎ.ఎస్. ఇ. అయ్యర్ యిందులో సభ్యులు.

బర్మాహైస్కూలు పరీక్ష

భారత ప్రభుత్వ పరిగణన

న్యూఢిల్లీ, మే 14

యుద్ధానికి ముందు రోజులనాటి బర్మాదేశపు అంగ్లో వర్నాక్యులర్ హైస్కూల్ పరీక్షను భారతదేశపు మెట్రిక్యులేషను పరీక్షతో సమమైందానినిగా భారత ప్రభుత్వం పరిగణించింది. ఆపరీక్షలో ఉత్తీర్ణులైనవారు కేంద్రీప్రభుత్వపు ఉద్యోగాలలో చేరడానికి అర్హులు.

యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషనుతో సంప్రతించి భారతప్రభుత్వం యీనిర్ణయం తీసుకుంది.

బెయిలుపై హత్యా నిందితుల విడుదల

హైదరాబాద్, మే 14

తూర్పు గోదావరిజిల్లా పట్టుకొండ గ్రామానికి చెందిన ఎ సత్యనారాయణ మూర్తి అతని తమ్ముడు ఎ.నారాయణ మూర్తి హత్యసందర్భంలో తూర్పు గోదావరి జిల్లా అడిషనల్ సెషన్సు జడ్జిచే కఠినకఠిన సంవత్సరం కఠినశిక్షను విధించినఎమ్. నారాయణమరో ఇద్దరిని బెయిలుపై విడుదల చేయుటకు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టుకు చెందిన జస్టిస్ మనోహర్ ప్రసాద్ ఆదేశించారు.

ప్రాసిక్యూషన్ వాదనప్రకారం సత్యనారాయణమూర్తి బలికలుగానికి చెందినవాడు. ఇతను పట్టుకొండకు చెందిన ఒక కాపుకన్య శాంతమ్మను లేవదెత్తుకొనివచ్చి వైవాహిక జీవితాన్ని అనుభవించ ప్రారంభించాడు. దీనిపై కాపుకులానికి చెందిన పైనిందితులు మరికొందరు ఉద్రిక్తులై 1957 జులై 14 న వీరి ఇంటిపై దాడి చేశారు. వారిద్దరిని కొట్టిచంపారు.

ప్రకటన

ఇందుమూలమున అందరికి తెలియజేయునదేమనగా రామన్నపేట తాలూకా నర్సాపురం గ్రామంలో మాకు గల సర్వేనెంబర్లు 42, 43, 93, 168 ఖుష్కి నా స్వాధీనములో గల రెండు నెంబర్లు గాక మిగిలిన ఆస్తిని బద్దం శాంతమ్మ అమ్మచూపుచున్నట్లు తెలియవచ్చినది. పై ఆస్తి పూర్వీకులు సంపాదించియున్నది కావున అమ్ముటకు హక్కులేదు. ఎవరయిన కొనే యెడల నేను జరుపుచర్యలకు వారే బాధ్యులు.

ఇట్లు

బద్దం శంకరమ్మ
సాకిన్, నర్సాపురం.

పెళ్లిళ్లకు

ప్రత్యేక స్టాకు
బెనారస్, బెంగుళూరు, కంచి
చీరెలు

విళంబి సం॥ వైశాఖ బ॥ ద్వాదశి
సా. 6-27 రేవతి తె. 4-43
వ. వ. 8-14 మొ: 5-2 వరకు.
(శాలివాహన శకము: 25-2-1880)
1958 మే 15 గురువారము

వ్యక్తి, సమాజం

"వ్యక్తి హితము వేరు, సమాజహితము వేరు. ఈ రెండిటి హితములు పరస్పర విరుద్ధములు అన్న వాదమును నేనెన్నటికిని అంగీకరింపజాలను."

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 మే 15

గురువారము

ఆయుర్వేదాభివృద్ధి

ఈవారము హైదరాబాదు నగరములో ఆయుర్వేద మహాసభలు జరిగినవి. ఈ మహాసభలు జరుపు ఉద్దేశము ప్రశంసనీయము. ఈ మహాసభలలో పెద్దలు, ఆయుర్వేద నిపుణులు, విద్వాంసులు పాల్గొనినారు. ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ అధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయశాఖమంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు యీ సభలలో పాల్గొని ఆయుర్వేద వైద్య విధానమును అభివృద్ధిలోనికి తీసికొని రావలసిన అవశ్యకతను ఉద్ఘాటించినారు. ఇందుకొరకు ప్రభుత్వపరంగా తగిన చర్యలు తీసికొనబడగలవని శ్రీ తిమ్మారెడ్డిగారు తెలిపినారు. ప్రభుత్వ విధానమును యీ విధముగా స్పష్టీకరించినందులకు శ్రీ తిమ్మారెడ్డిగారిని అభినందించుచున్నాము.

ఆయుర్వేదమును గూర్చి కొందరు అలోపతి వైద్యులు అనవసరముగా ఉలికిపడుచున్నదర్శనాలు మా దృష్టిలోనికి వచ్చినవి. ఈ ఉలికిపాటు సరియైనది కాదు. ఆయుర్వేద పోషణను గూర్చి ప్రభుత్వము శ్రద్ధవహించుటను గూర్చి యీ మధ్య అలోపతీ వైద్యులు చేసిన ఆరోపణలు నిరాధారమైనవి; అసంగతమైనవి; శోచనీయమైనవి. ప్రభుత్వము యేమైన పనిచేసినప్పుడు ఆ పని తమకు యిష్టము కాకపోయినచో స్పష్టముగా ఆ సంగతి చెప్పవలెను కాని యేవో లేనిపోని ఉద్దేశాలను ఆపాదించి, అసత్యమైన ఆరోపణలుచేయుట భావ్యము కాజాలదు. ఆయుర్వేదవ్యాప్తిని గూర్చి ఉలికిపడుచు, యీ విధమైన మనస్తత్వము పెంపొందించుకొనుచు కొందరు అలోపతీ వైద్యులు చేసిన ప్రకటనలు యెట్లున్నప్పటికిని ఆ విషయమై యెవరును యెటువంటి ప్రాధాన్యత యీయవలసిన అవసరము లేదు. ఈనాడు దేశీయ వైద్య విధానాలను విశేషించి ఆయుర్వేదమును ప్రత్యేకముగా వ్యాప్తిలోనికి తీసికొని రావలసిన అవశ్యకత కలదు. ఈ ఆవశ్యకతను గ్రహించి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము తగిన యేర్పాటులు చేయగలదని ఆశించుచున్నాము.

ఆయుర్వేదములో ఉత్తమ చికిత్సావిధానాలు కలవు; రోగనిదానము ఆయుర్వేదములో అత్యంతశాస్త్రీయపద్ధతిలో చేయబడుచుండును. నిజానికి అలోపతీలో రోగనిదానము చాల అసమగ్రమైనది. ఆయుర్వేదములో లోటులులేవని మేము చెప్పుటలేదు. అనేక శతాబ్దాల నుండి యీ వైద్యవిధానానికి అర్హపోషణ లేనందున పరిశోధన కుంటుపడిపోయినది. ఈ లోటును యీనాడు మనము నివారించి, ఆయుర్వేద వైద్యవిధానమును వ్యాప్తి చేయుటతో పాటు అందులో పరిశోధనను ప్రోత్సహించవలసిన ఆవశ్యకత కలదు. ఈ పనికి ఆయుర్వేదములో నిపుణులు పూనుకొనవలెను. ప్రభుత్వము వారికి ప్రోత్సాహము యీయవలెను.

ఈనాడు మన అవసరాలకు అనుగుణముగా దేశములో వైద్యసౌకర్యాలు లభించుట లేదు. అలోపతీ వైద్యవిధానము అత్యంత వ్యయ ప్రయాసలతో కూడుకొని, పల్లెపట్టులలోని సాధారణ ప్రజానీకమునకు అందుబాటులోలేదు. దేశీయ వైద్యవిధానాలను ప్రోత్సహించి యీ లోటును నివారించవలెను. ఈ సందర్భమున ఒక్క విషయమును గూర్చి జాగ్రత్తవహించవలెను. చదువురాని సంచిపట్టు వైద్యులనుండి యీ ఆయుర్వేదమును రక్షించవలసియున్నది. శాస్త్రీయముగా యీ వైద్యవిధానమును అభ్యసించినవారికిమాత్రమే వైద్యము చేయు అవకాశము యీయవలెను చదువురాని, శాస్త్రజ్ఞానములేని వైద్యులవలన జరుగు హానిని నివారించవలెను.

—...

వరద నివారణ పథకాల నిమిత్తం రాష్ట్రాలకు ఆర్థిక సహాయం

శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం వివరణ

న్యూఢిల్లీ, మే 14

వరద నివారణ పథకాల దర్యాప్తు నిమిత్తం ఇండియా ప్రభుత్వం రాష్ట్రాలకు ఋణాల రూపంలో ఆర్థిక సహాయం చేయడానికి ఇటీవల నిశ్చయించినదని కేంద్ర నీటి పారుదల విద్యుత్తు శాఖా మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ఇక్కడ కేంద్ర వరద నివారణ మండలి 7 వ సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తూ వెల్లడి చేశారు.

వరద నివారణ కార్యక్రమంలోని ద్వితీయ ఘట్టం త్వరితగతిని అమలు జరుపబడుతోందనీ, ప్రథమ ఘట్టంలో సర్వేలకు దర్యాప్తులకు ప్రాముఖ్యం యివ్వబడిందనీ అన్నారు.

గత సమావేశంలో కేంద్ర వరద నివారణ మండలి ఆమోదించిన అనేక పథకాలు- బాగ్మతి, బుర్హీగండక్, కక్లూబలాన్ వెంట కరకట్టలు పోయడం మొదలైనవి పూర్తిచేయ బడ్డాయని తెలియజేశారు.

ఆయన యింకా యిలా అన్నారు; "కొన్ని ప్రాంతాలలో ఘగ్రా వెంటకూడా కరకట్టలు పోయబడ్డాయి. యు.పి. లోని అనేకవేల గ్రామాల మట్టం పెంచబడింది. బీహార్, పశ్చిమ బెంగాలు మొదలైన రాష్ట్రాలలో అనేక పట్టణ సంరక్షణ పథకాలు అమలు జరపబడ్డాయి. కోసీ ప్రాజెక్టుపై పని చురుకుగా సాగుతోంది.

ద్వితీయ ప్రణాళికలో వరద నివారణ కార్యక్రమాల నిమిత్తం 60 కోట్లు కేటాయించబడింది. అందులో దర్యాప్తుల నిమిత్తమూ, కోసీ దామోదర లోయ కార్పొరేషను వరద నివారణ కార్యక్రమాల నిమిత్తము కేంద్ర పాలిత ప్రాంతాలలోని కార్యక్రమాల నిమిత్తమూ కేటాయించిన మొత్తం 16.91 కోట్లు, అనగా రాష్ట్ర ప్రభుత్వాలకు వరద నివారణ పథకాల నిర్వహణ నిమిత్తం ఋణాల రూపంలో 48.09 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం చేయడానికి అవకాశం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వాలకు 1956-57 లో 8.86 కోట్ల రూపాయల ఋణాలు, 1957-58 లో 8.16 కోట్ల రూపాయల ఋణాలు మంజూరు చేయబడ్డాయి. ఈవర్షంకింద 1958-59కి కేటాయించిన మొత్తం 8 కోట్లు.

కుండెడు నీటికై నలుగురికి గాయాలు

కటక్, మే 14

నీటి కరువు తీవ్రంగా ఉన్న గోవిందపూర్ గ్రామంలో ఒక్క నీటికుండకై జరిగిన తగవులో నలుగురు తీవ్రంగా గాయపడినారు.

బన్సీధర్ సేనాపతిఅను అతను చాచుకొని ఉంచుకొన్న కుండెడు నీటినుండి ప్రక్కఇంటి అతనువచ్చి తన బాహాన్ని చల్లార్చుకొన్నాడు. దీనిపై కొట్లాట ప్రారంభమైనది. ఈ విధంగా నీళ్ళు దాచుకొనుట నేరంగా పరిగణింపబడి ఈ విషయం పోలీసులకు ఫిర్యాదు చేయబడినది.

...—

అధికతర వేడిని ఉత్పాదనచేసే అణుయంత్రం

హాస్టింగ్టన్, మే 14

ఫోర్టు గ్రిల్ కి ఉష్ణం విద్యుచ్ఛక్తి సరఫరాచేసే నిమిత్తం అలాస్కాలో తొలి అణు విద్యుత్పాదక యంత్రం నెలకొల్పటానికి సైనిక శాఖ ఒక కాంట్రాక్టు ఇచ్చింది. ఇది ఫెయిర్ బ్యాంక్సుకు ఈశాన్య దిశన 85 మైళ్ళలో నిర్మించబడుతుంది. ఇది 1957 సంవత్సరారంభంనుంచే వర్జీనియా రాష్ట్రంలో ఫోర్టు లెవ్వాయర్ వద్ద పనిచేస్తున్న పోటో టైప్ యంత్రాన్ని పోలిఉంటుంది అణుశక్తి కమీషన్, రక్షణ శాఖలు సంయుక్తంగా తలపెట్టిన అనేక యంత్రాల నిర్మాణంలో ఈ అణుశక్తి రియాక్టర్ తొలి నిర్మాణం అని సైనిక శాఖ ప్రకటించింది. 2 కోట్ల 40 లక్షల పౌండ్లు బొగ్గు కాలిస్తే ఎంత వేడి జన్మిస్తుందో ఈ పాకేజి యంత్రం ఒక్క వీరాదిలో అంతకు సమానమైన వేడి జనింపజేస్తుంది. అదే కాలానికి ఈ యంత్రం దాదాపు 11 పౌనుల ఇంధనాన్ని వినియోగిస్తుంది.

కరీంనగరం పి. ఎ. బదిలీని ఆపివేయాలి!

కరీంనగరం, మే 14

కరీంనగరంజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంనుండి ఈ దిగువ ప్రకటన విడుదల చేయబడింది.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డ తదుపరి తెలంగాణ వారికి తగిన రక్షణలు కల్పించబడగలవని నిర్ణయం జరిగింది ముఖ్యంగా ఉద్యోగాల విషయంలో ఆంధ్రా ప్రాంతంవారిని అనేక ముఖ్య స్థానాలలో నియమించడం మూలంగా తెలంగాణపుజిల్లాలలో ఒకవిధమైనఆందోళన ప్రారంభమైంది. ప్రస్తుత కరీంనగరంకలక్టర్ గత 8,4 నెలలక్రితంఆంధ్రా నుండి బదిలీమై వచ్చాడు అంతకు క్రితంనుండి కలక్టర్ గారి పర్సనల్ అసిస్టెంటుగారు తెలంగాణ ప్రాంతీయుడే వుంటు ఉన్నాడు.

కాని ఈ మధ్యన ఈ తెలంగాణ ప్రాంతం పి. ఎ. గారిని బదిలీచేసి ఆ స్థానానికి ఆంధ్రా అతన్ని నియమించమన్నట్లు ఆర్డర్స్ జారీచేశారు. దాని వల్ల కలక్టర్ పి. ఎ గారలు ఆంధ్రా ప్రాంతంవారే అవుతున్నారు. ఈ యిద్దరు ఆంధ్రా ప్రాంతం వారవటం మూలంగా తెలంగాణ పరిస్థితులు తెలువడం చాలా క్లిష్టమైన విషయం.

ప్రస్తుతం పి. ఎ. గారిని బదిలీ చేయటం మూలంగా జిల్లాలోని ప్రజల్లో ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులలో ఒకవిధమైన ఆందోళన బయలుదేరింది. ప్రాంతంవారిని నియమించినందుకు తెలంగాణ రక్షణలకు భంగం వాటిల్లుతుందనటంలో సందేహంలేదు.

పి. ఎ. గారి బదిలీని వెంటనేఆపి, రెవిన్యూ అసిస్టెంట్ గారిని బదిలీచేసి ఆస్థానానికిఆంధ్రీఅతనినినియమించితే చాలా బాగుంటుంది. లేని తీరుకు ప్రతస్తుంఉన్న కలక్టర్ గారినే బదిలీచేసి తెలంగాణ ప్రాంతంవారిని నియమించి పి. ఎ. గారిని బదలీచేస్తే ఏలాంటి ఆందోళన ఉండదు. ఆ విధంగా కాని చో ఆంధ్రీ, తెలంగాణఅనే విభేదాలు బలంగా తయారై యింకా ఎక్కువ ఆందోళనకు తెలంగాణ ప్రజలు ముఖ్యంగా ఈలాంటి సంకుచిత విధానాలను నిరసించడానికై కరీంనగరం ప్రజలు ముందుండగలరు.

కాశ్మీర్ ప్రజల నిర్ణయం తిరుగు లేనిది

బాయ్‌పూర్ లో బక్షి ప్రకటన

బాయ్‌పూర్, మే 14

కాశ్మీర్ భారతదేశాలమధ్య శాశ్వతంగా గల రాజకీయ సాంఘిక, సాంస్కృతిక సంబంధాలు రక్షణీయమైనవి భావపరమైనవి గూడాను. వీనిని ప్రపంచంలోని ఏ శక్తి వెడగొట్టజాలదు అని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహ్మద్ ఇక్కడ ఉద్ఘాటించారు.

మధ్యప్రదేశ్ జమయతుల్ ఉలేమా యెహింద్‌కు ప్రారంభోత్సవం చేస్తూ వీరు పాకిస్తాన్ ఒక ముస్లిముల గుత్తరాజ్యం కాబోదని ఇస్లాం మతావలంబకులు ఒక్కపాకిస్తాన్‌లోనే కాక ఇండియాలోను ప్రపంచపు పెక్కు ఇతర దేశాలలోనుఉన్నారని ఒకదేశానికి దానిపరిహద్దులకు మాత్రమేమతం పరిమితమై ఉండబోదని హెచ్చరించారు.

కాశ్మీరీయులకు స్వయం నిర్ణయాధికారాన్ని సాధించి పెడుతామని పాకిస్తాన్ చేస్తున్నంత మోసమైన ప్రచారం మరొకటి లేదు అని బక్షీగులామ్ మహ్మద్ అన్నారు. తన ప్రజలకు ఇట్టి హక్కును లేకుండా పాకిస్తాన్ అణగద్రొక్కుతూ ఇతరులకేదో సాధించి పెడతానని అనడంకన్నా బూటకము మరొకటి లేదు. పాకిస్తాన్‌లో ఇంతవరకు ఒక్కసారి గూడా జనరల్ ఎన్నికలు జరుగలేదు. కాశ్మీర్ పేరుతో అది పొందుతున్న రంధితో నిద్రమ గూడా కోల్పోతున్నది.

"కాశ్మీరీయులు స్వయం నిర్ణయాధికారాన్ని ఒక్కసారిగాదు పెక్కుమారులు వినియోగించుకొన్నారు. స్వేచ్ఛగా నిష్పాక్షికంగా జరుపుకొన్నారు జనరల్ ఎన్నికలు. భారతదేశంలో అంతర్భాగంగా కాశ్మీరీయులు ఉండ నిశ్చయించుకొన్నారు. ఇది మా తిరుగులేని నిర్ణయం" అని ప్రకటించాడు బక్షి.

భార్యాభర్తలతగువు తీర్చబోగా...

బోయిగూడలో ఒక స్త్రీ మృతి

సికింద్రాబాద్, మే 14

భార్యాభర్తలతగువులో జోక్యంకలిగించుకొన్న ఒకవృద్ధస్త్రీ అందు భర్త కొట్టిన దెబ్బకు పడిపోయి చనిపోయింది.

బోయిగూడాలో నివశిస్తున్న శ్రీమతి పేరిరాఅనే 78 సంవత్సరాల వయస్సుగల అవృద్ధస్త్రీతన యింటిలో పనిచేసే స్త్రీ ఆమెభర్త నరసింహ తీవ్రంగా కొట్టాడుకొంటుంటే చూడలేకవారిని కొట్టివారించబోయింది. కాని నరసింహ తనచేతిలోగల కర్రతో ఆమెను కొట్టడంతో ఆమె చనిపోయింది.

రైల్వేపోలీసులు ముద్దాయిని అరెస్టు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

...—

ఎగువసభకు సోషలిస్టు పార్టీ నామినేషన్లు

హైదరాబాద్, మే 18

ఆంధ్ర ప్రదేశ్ ఎగువ సభకు రాష్ట్ర సోషలిస్టు పార్టీ వైజాగ్-శ్రీకాకుళం స్థానిక సంస్థల నియోజకవర్గము నుండి శ్రీ వి. వి. కృష్ణమూర్తి రాజును, గ్రాడ్యుయేట్ల నియోజకవర్గమునుండి శ్రీ వి. ఎస్. శాస్త్రి ని అభ్యర్థులుగా నిలిపింది. ఇతర అభ్యర్థుల నిర్ణయము రేపు జరుగుతుంది.

సైకిళ్ళ నగరం హైద్రాబాద్

సైకిళ్ళ సంఖ్యలో ఇండియాలో ప్రథమ స్థానం: ప్రపంచంలో ద్వితీయస్థానంలో ఉన్నవైనం

నగరంలో రిక్షావారు ఎదుర్కొంటున్న యిబ్బందులు

హైద్రాబాద్, మే 14

అతి సైకిళ్ళున్న హైద్రాబాదును సైకిళ్ళ నగరంగా పేర్కొనవచ్చు. భారతదేశంలో మరేనగరంలోనూ యిన్ని సైకిళ్ళు లేవు. ప్రపంచంలో కోపెన్‌హాగన్ తరువాతి స్థానం హైద్రాబాద్‌దే.

మూడు చక్రాల రిక్షాల విషయంలోకూడా హైద్రాబాదుదే ప్రథమ స్థానం. సుమారు 15,000 సైకిలు రిక్షాలు హైద్రాబాదు నగరంలో ఉన్నవి. 80 వేల కుటుంబాలు రిక్షా వృత్తివలన బ్రతుకుతున్నవి.

రాష్ట్ర రాజధానిలో సామాన్య మానవుని వాహనం సైకిల్. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత పెరిగిపోయిన ట్రాఫికుకు ప్రభుత్వ బస్‌లు సరిపోవడంలేదు.

మూడు చక్రాల రిక్షాలలో లోగడ ఇద్దరు ప్రయాణికులను కూర్చుండనిచ్చేవారు కాదు. కాని రిక్షావారి ఆందోళన ఫలితంగా యిప్పుడు యిద్దరు కూర్చుండడానికి అంగీకరించారు.

రోడ్లు విశాలమైనవి కాదు

ఒకప్పుడు విశాలమైన వనుకొన్న హైద్రాబాదు రోడ్లు ట్రాఫికు పెరగడంతో యిప్పుడు రోడ్లు సన్నబడినట్లు కనబడుతున్నవి. ప్రజలకు రిక్షాలు ఎక్కడమంటే చాల ఆందోళనకరంగా ఉంటుంది. చాలమంది రిక్షావాడ్రైవర్లు త్రాగి ట్రాఫికు నిబంధనల్ని లెక్కచేయరు.

రిక్షాలవారి యిబ్బందులు

కాని రిక్షావాడ్రైవర్లు తమ యిబ్బందుల్ని పరికరువు పెడతారు. కాకయూనిఫారం ఉన్నవారు తమమ బెదరగొడుతుంటారని వారిబాధ. తన ఆదాయంలో సగభాగం వారినుండి రక్షించుకోడానికే ఖర్చు తుందని రిక్షావాడు వాపోతాడు.

మొత్తం రిక్షావాడ్రైవర్లలో 2 శాతం మందికి స్వంత రిక్షాలున్నవి. ఒక బదువేలు పెట్టుబడి పెట్టగలవ్యక్తి ఆరు రిక్షాలను నిర్వహిస్తూ ఆడబ్బును ఆరు నెలలలో సాధించగలడు.

రిక్షాల యజమానులు తీసుకొనే రిక్షా అద్దెం రేట్లను కంట్రోలుచేసే శాసనంలేదు. మునిసిపల్ కార్పొరేషన్‌గాని ప్రభుత్వంగాని రిక్షాలను కొని వాటిని పరిమైన రేటుకు అద్దెకిస్తూ అద్దె-కొనుగోలు విధానాన్ని ప్రవేశపెట్టి డబ్బు కాజేసే మధ్యవర్తి బారినుండి తప్పించాలని అన్నారు.

రిక్షాల లైసెన్సులు

రిక్షావారు సంవత్సరానికి రెండు సార్లు ఫొటో లైసెన్సును రిన్యూ చేయించవలసి ఉంది. పని ఏమీలేక ఈ వృత్తిని స్వీకరించిన రిక్షావారికి యిదొక యిబ్బందికరంగా ఉంది గ్రామీణ ప్రాంతాలలోని భూములులేని కూలీలు చాలమంది యిటీవల నగరానికి వచ్చి రిక్షావృత్తి అవలంబించారు.

విద్యావంతులైన రిక్షావారు

రాత్రిపూట రిక్షాలు నడిపే విద్యావంతులైన నిరుద్యోగులు కూడ చాలమంది ఉన్నారు.

రిక్షాలలో నివాసం

కుటుంబాలులేని చాల మంది రిక్షావారికి వారి రిక్షాలే చిన్న యిండ్లు. వారు పేవ్‌మెంటు హోటల్స్‌లో తిండి తింటూ తమ రిక్షాలలోనే విశ్రాంతి గైకొంటారు. నగరములో రిక్షా స్టాండ్‌లున్నవి. కాని వాటికి పెద్దులేవు. అక్కడఎండకూ, వానకూ గురికావాలి. రిక్షావారిలో చాలమంది క్షయవ్యాధికి గురౌతున్నారు.

రిక్షాలసంఖ్య పెరగరాదు

రిక్షాలసంఖ్య పెరుగరాదని ప్రభుత్వ సంకల్పం. మానవునిపై మానవుని స్వారీని మొత్తానికి నిరోధించాలనేది ప్రభుత్వ అంతిమ లక్ష్యం. ఇప్పుడు కొత్తగా ఎవరికీ లైసెన్సులివ్వడంలేదు పాతవాటినే రిన్యూ చేస్తున్నారు. ఫలితంగా లైసెన్సులులేని రిక్షాలు 5 వేల వరకూ ఉన్నవి.

ఇటీవలట్రాఫిక్ పోలీసులు లైసెన్సులేని రిక్షాలను పట్టుకోడానికి ఉద్యమించగా మొత్తం 8 గంటల పాటు రిక్షాలన్నీ సమ్మెచేసినవి.

అసలు ఎక్కడా పనిదొరకనివారికి ఎంతకష్టమైనా ఈపనికూడా లేకుండా చేయరాదని రిక్షావారిభావం.

రోడ్లపై ఎన్నో రిక్షాలు, సైకిళ్ళు నడుస్తున్నా ప్రమాదాలు అంతగాలేక పోవడం ట్రాఫిక్ పోలీసుల సమర్థతకు నిదర్శనం. (యు. పి. ఐ)

పెండ్లి పిల్లల తారుమారు

అహ్మదాబాద్, మే 14

పెండ్లిడ్డ పూర్తి చేసుకొనివెళ్ళుచున్న రెండు పార్టీలలో పెండ్లి పిల్లల మార్పువల్ల కొంతగందరగోళం వ్యాపించినది.

రెండు పెండ్లిపార్టీలు వేర్వేరు స్థానాలకు వెళ్ళవలసినవి ఒకే కంపార్టుమెంట్‌లో ఎక్కాయి. అరగంట రైలులో ప్రయాణించిన తర్వాత ఒక పార్టీ అహ్మదాబాద్‌కు ఇరువది మైళ్ల దూరంలోగల కోలాల్‌లో దిగిపోయినది. రెండవ పార్టీ మరికొంత దూరంవెళ్ళిన తరువాత చూచుకొన్నచో పెండ్లి కూతుర్లు తారుమారైనట్లు కనుగొన్నారు. దీనిపై వెంటనే వారిలో కొందరు పెండ్లిపిల్లను తీసుకొని మరో బండిలోప్రయాణించి మొదటిపార్టీని కలసి వారి పిల్లను వారికి అప్పగించి తమ పిల్లను తీసుకొని వచ్చారు.

ఋణాల సేకరణ

బొంబాయి, మే 14

భారత ప్రభుత్వము ప్రకటించిన మూడురకాలఋణాలకూ పేర్కొనబడిన మొత్తం పూర్తిగా లభించిన కారణంగా వాటిని నేటిమధ్యాహ్నం ముగించినట్లు రిజర్వుబ్యాంక్ ఒక పత్రికాప్రకటనలో పేర్కొన్నది.

.....

భారతదేశంచే ఆటో మొబైల్ బ్యాటరీల ఎగుమతి

బొంబాయి, మే 14

ఇండియాలో తయారు చేయబడిన ఆటోమొబైల్ బ్యాటరీలు తొలిసారిగా ఎగుమతి చేయబడినవి.

భారత దేశంలోని బ్యాటరీఉత్పత్తిదారుల భారీసంస్థ అగు స్టాండర్డుబ్యాటరీస్ లిమిటెడ్ ఎగుమతిచేసిన ఈ బ్యాటరీలు బస్సులు మరియు ట్రక్కులకు ఉపయోగింపబడగలవు వీనిఎగుమతితో భారతదేశం ఆగ్నేయ ఆసియాబ్యాటరీ మార్కెట్ పోటీలో ప్రవేశించినది. ఇటీవలివరకు భారత దేశం స్వయంగా బ్యాటరీలదిగుమతి చేసుకొనేది. వీనికై ఏటా ఒక కోటి రూపాయల విదేశీ నాణెము ఖర్చయ్యేది. ఈపరిస్థితి స్టాండర్డు బ్యాటరీస్ లిమిటెడ్ లాంటి సంస్థల కృషితో పరిపండ్లలో తారుమారైనది.

పారిశ్రామిక యంత్ర పరికరాల ఉత్పత్తి పెరుగుదల

యంత్రపు పనిముట్ల ఉత్పత్తి రెట్టింపు అయినదని ప్రకటన

న్యూఢిల్లీ, మే 14

భారీపరిశ్రమలకు, చిన్నరకం పరిశ్రమలకు అవసరమైన యంత్ర పరికరాలు, యంత్రపు పనిముట్ల ఉత్పత్తి 1957వ సంవత్సరంలో బాగా పెంపొందింది.

వస్త్రపు పరిశ్రమకు అవసరమైన పరికరాల ఉత్పత్తి కూడ పెరిగింది. 1957వ సంవత్సరంలోని మొదటి 11 నెలలలోను 888 కార్డింగు యంత్రాలు ఉత్పత్తి అయినాయి. గత సంవత్సరంలోని అదేకాలంలో 726 కార్డింగు యంత్రాలు ఉత్పత్తి అయినవి. రింగు ఫ్రేముల ఉత్పత్తి 1,110 నుంచి 1255కి, డ్రాయింగు ఫ్రేములఉత్పత్తి 24నుంచి 80కి పెరిగింది.

ఈపరిశ్రమ అతిస్వల్ప కాలంలోనే ప్రశంసనీయమైన పురోభివృద్ధిని సాధించింది. రింగు ఫ్రేములు, కార్డింగు యంత్రాలు, ఉత్పత్తి విషయంలో దేశీయ ఉత్పత్తిదార్లు అవసరాలకు తగినట్లు ఉత్పత్తిచేసే స్థితిలో వున్నారు.

జనవనార మిల్లులకు అవసరమైన యంత్రాల ఉత్పత్తి కూడా చెప్పుకోదగినంత పెరిగింది. బొంబాయిలో ఒకసంస్థ చెరుకు గానుగను నెలకొల్పడానికి ఒక జెకోస్లావాకియాసంస్థ సహకారంతో కృషిచేస్తున్నది. బొంబాయి రాష్ట్రంలోని నాలుగు సహకార చక్కెర ఫ్యాక్టరీలకు మద్రాసులోని ఒకసంస్థ యంత్రపరికరాలను తయారు చేస్తున్నది.

కాగితం ఫ్యాక్టరీకి అవసరమైన యంత్రపరికరాల ఉత్పత్తి సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి ఒక కమిటీ నెలకొల్పబడింది. బ్రిటనులోని కొన్ని సంస్థలు, స్వీడన్, జర్మనీలలోని సంస్థలు యీవిషయంలో సహాయపడుతున్నవి.

ఆర్థిక పనిముట్లు

జపానులోని ఒకసంస్థ తోడ్పాటుతో చేతితోపనిచేసేఅల్లిక పనిముట్ల తయారీ పథకాన్ని బొంబాయిలోని ఒక పారిశ్రామికవేత్త ప్రభుత్వానికి అందచేశారు. ప్రభుత్వం ఆ పథకాన్ని పరిశీలిస్తున్నది

యంత్రపు పనిముట్లఉత్పత్తి 1956 కంటె నూటికి నూరు రెట్లు పెరిగింది బెంగుళూరులోని హిందుస్థాన్ యంత్రపుపనిముట్ల ఫ్యాక్టరీ నెలకు 80 యంత్రపు పనిముట్లను ఉత్పత్తి చేస్తున్నది. మిల్లింగు యంత్రాల ఉత్పత్తిని కూడ ఈసంస్థప్రారంభించింది. అంబర్‌నాథ్‌లోని పబ్లిక్ సంస్థ, ప్రయివేటు రంగంలోని యితరసంస్థలుకూడ అభ్యుదయాన్ని సాధించాయి.

సైనిక విద్య ప్రతి దేశానికి అవసరం

నాసిక్‌లో శ్రీ ప్రకాశ వివరణ

నాసిక్, మే 14

దేశరక్షణకు ప్రతిఒక్కరూ సైనిక విద్యను పొందడం చాలా అవసరమని బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ ఇక్కడ వివరించారు ఇక్కడ మూడు రోజులపాటు మకాంచేసిన గవర్నర్ భోన్సులె సైనిక పాఠశాలను దర్శించారు. గుర్రపుసవారిమరియు వైరింగ్ ప్రదర్శింపబడినతర్వాత శ్రీ ప్రకాశ ఈసంస్థ స్థాపకులయిన శ్రీ బి ఎస్. మూంజేను ప్రశంసించారు. సైనిక విద్య ఒక్క యుద్ధావసరం కొరకేనని తలచడం పొరపాటని గడచిన రెండు ప్రపంచ యుద్ధాలవల్ల అన్ని దేశాల ప్రజలు విసిగి వేసారి ఉన్నారని శాంతి సంప్రదింపులద్వారా అన్ని సమస్యల పరిష్కరించుకోవాలన్న భావం రోజురోజుకూ బలపడుచున్నదని వివరించారు వీరు దురాక్రమణల నిరోధానికి సైనికవిద్య ప్రతి దేశానికి అవసరమే ఇట్టి పాఠశాలలు దేశానికి ప్రభుత్వానికి ఎంతో ఉపయోగకరమైనవి యువకులలో ఇవి క్రమశిక్షణను పెంపొందించగలవు. ఇక్కడి మరికొన్ని సంస్థల సందర్శించిన తర్వాత గవర్నర్ కు శివాజి ఉద్యా

వినాయకపురంలో అగ్ని ప్రమాదం

85 గుడిసెలు భస్మీపటలం

ఖమ్మం, మే 18

అశ్వరావుపేట సమీపానగల వినాయకపురం గ్రామంలో గత మంగళవారంనాడు ఘోరమైన అగ్ని ప్రమాదం సంభవించగా ఒక పెద్దయిల్లు, 85 గుడిసెలు భస్మీపటలమైనవి సుమారు 50 కుటుంబాలవారు నిరాశ్రయులైనారు రు 20,000 అస్తినష్టం సంభవించివదను కొంటున్నారు

పూనెం ఎర్రప్ప అనేవాని యింటిలో ముందు ప్రారంభమైన ఈ అగ్ని ప్రమాదం క్రమంగా సమీపంలోని గుడిసెలకు వ్యాపించింది అగ్నిని ఆర్పివేయడానికి జరిగిన ప్రయత్నాలన్నీ విఫలమైనవి. బాధితులకు స్థానిక పరిపాలనా శాఖ ఉద్యోగులు, ప్రజలు సహాయపడుతున్నారు. (ఎ-ఎన్-ఎస్)

శ్రీ జహీర్ అహ్మద్

హైద్రాబాద్, మే 18

పరముఖి పఠాన మధ్య ప్రాంతాన్ని కుస్ నటిస్తున్న జహీద్ అహ్మద్ ఐ ఎస్. ఇరాక్, లెబనాన్, సిరియా దేశాల ఇప్పటివరకు పర్యటించారు. ప్రస్తుతం వీరు సూడాన్, టూర్సు, ఆఫ్రికాకు వెళ్ళుతున్నారు జహీర్ అహ్మద్ ఇరాక్ ప్రధానిని సిరియా దేశీయాంగ మంత్రి కల్నల్ సిరాజ్‌ను కలిశారు లెబనాన్‌లోని అరబ్ కాంగ్రెస్‌కులు శిబిరాల దర్శించారు

జూన్ ప్రారంభంలో జహీర్ అహ్మద్ కైరోకు వెళ్ళుతున్నారు అక్కడినుండి లెనిన్గ్రాడ్ మరియు పారిస్‌కు పోతారు న్యూయార్క్‌కు వచ్చిన తర్వాత యునో సాంఘిక వ్యవహారాల బ్యూరో డైరెక్టరుగా పని చేస్తారు

వస్త్రపరిశ్రమ కేంద్ర వేతన నిర్ణాయక సంఘం

బొంబాయి మే 14

వస్త్ర పరిశ్రమ కేంద్ర వేతననిర్ణాయక సంఘం కలకత్తాలో మే 27 నుంచి విచారణ ప్రారంభిస్తుంది

వేతన నిర్ణాయక సంఘం ఎదుట సాక్ష్యం యివ్వగోరే యజమానులు ప్రతినిధులు, కార్మికుల ప్రతినిధులు మొదలైనవారు మే 20 వ తేదీలోగా ఈక్రింది చిరునామాకు వ్రాయాలి - వేతన నిర్ణాయక సంఘం కార్యదర్శి, సిటీ ఎస్ బిల్డింగు 298, బజార్ గేట్, స్ట్రీటుఫోర్టు బొంబాయి

మత్స్య పరిశ్రమాభివృద్ధి కృషి

న్యూఢిల్లీ, మే 14

మత్స్య పరిశ్రమాభివృద్ధి శాఖ 1958-59 వ సంవత్సరంలో పాట్నాలో నెలకొల్పబడగలదు ఇంతకు ముందు కలకత్తా గౌహతి, అలహాబాదు, భోపాల్, హైద్రాబాదు, బెంగుళూరు మండపంలో యీశాఖలువున్నాయి

రేడియో

హైద్రాబాద్

404.4 మీటర్లు (740 కిలోసై)

శుక్రవారం మే 16

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-00 (తె-వా), 7-15 కర్ణాటక సంగీతము 7-45(క-వా), 8-00 (ఆం-వా), 8-15 (హిం-వా), 8-30 హిందూస్థానీసంగీత పాఠము, 8-45 ఘజల్ (ఎ భ), 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 భజన్ (భ), 12-50 (మ-వా), 1-00 స్త్రీ సంసాద్ (ఉర్దూ) 1-45 వాద్య సంగీత్ (భ), 1-50 (తె-వా), 2-00 వాద్య సంగీత్(ఎ భ), 2-10 (ఉ-వా), 2-30 సుగమ్ సంగీత్ (భ), 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు,6-05 ప్రాంతీయ వార్తలు, 6-15గ్రామసీమ, 7-00 (తె-వా), 7-15 గ్రామసీమ, రంగుల రాట్నం 7-30 మహారాజపురం విశ్వనాథ అయ్యర్ (మద్రాసు నుండిరికార్డు) 9-00(ఆం-వా), 9-15 (ఉ-వా), 9-30 సుగమ్ సంగీతము(ఎ భ), (విజయవాడనుండి రికార్డు), 9-50 గాంధీ చర్చ (హిందీ) 10-00 హిందూస్థానీ పాశ్చ్యసంగీతము(ఎ భ), 10-30ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం (ఎ భ), 6-35ప్రసారతరంగిణి 6-40భక్తిరంజని, (ఎ భ)అంబటిపూడి శ్రీరామమూర్తి వయొలిన్ 7-40 గాంధి చర్చ-భజనావళి 8-00 (ఆం-వా), 8-15(హిం-వా), 8-30 ప్రసార సమాప్తి

మ॥ 1-00సుగమసంగీతము (ఎ భ), 1-30 కోమలవల్లి, శ్రీనివాసన్ వయొలిన్ యుగళం (భ), 1-40 (హిం-వా), 1-50 (తె-వా), 2-00 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 (తె-వా) 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 మహారాజపురం విశ్వనాథ అయ్యర్ (మద్రాసునుండిరికార్డు), 9-00 (ఆం-వా), 9-15 నయబోధ నాటిక రచన రావూరి భరద్వాజ 9-30 సుగమ సంగీతము (ఎ భ), 9-50 అంబటిపూడి శ్రీరామమూర్తి వయొలిన్ 10-30 ప్రసార సమాప్తి

ఇద్దరుశాస్త్రజ్ఞులతో 40,000 అడుగుల ఎత్తుకువెళ్ళిన గాలి గుమ్మటం

అంతరిక్షం గురించి సేకరించిన కొత్త సమాచారం

మినియాపోలిస్, మే 14

అమెరికా నౌకాదళం శాలూకు శాస్త్రవేత్తలు పంపిన గాలి గుమ్మటం 40,000 అడుగుల ఎత్తుకు ఆకాశంలోకి వెళ్ళి వచ్చింది ఇందులో శాస్త్రజ్ఞులుకూడా ఉన్నారు ఇంత ఎత్తుకు ఈ గుమ్మటం పోవటంవల్ల ఈ శాస్త్రవేత్తలు ఎంతో తృప్తి చెల్లడించారు ఈగుమ్మటంలో అంతరిక్షంలో స్ట్రాటావరణం (స్ట్రాటోస్ఫియర్)లోకి పోయి వచ్చింది దీని ద్వారా జరిగిన ప్రయోగంవల్ల లభించిన ఆకాశ వైద్యం, ఖగోళ సంబంధమైన సమాచారాలను ఈ శాస్త్రవేత్తలు నేడు పరిశీలిస్తున్నారు

ఈ గుమ్మటం ద్వారా లభించిన కొత్త సమాచారం దీనిలో ఆకాశంలోకి వెళ్ళివచ్చిన శాస్త్రవేత్తలకు కలిగిన మానసిక అనుభవాలు, అంతర్గ్రహయానంలో మానవులు తట్టుకొని నిలవ కలిగేటట్టు చేయటంలో ఎంతో ఉపకరించగలవని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు

ఈ గుమ్మటం 80 అడుగుల వ్యాస పరిమాణం కలది ఇందులో పైలట్, వాతావరణ పదార్థ విజ్ఞాన శాస్త్రవేత్త అయిన కమాండర్ ఎం.డి.రాస్, ఖగోళ శాస్త్రజ్ఞుడు ఆల్‌ఫ్రెడ్ హెచ్ మైక్సెల్ అనే శాస్త్రజ్ఞులు ఇద్దరు ఈ గుమ్మటంలో ఎక్కి 12 గంటల పాటు అందులో వసనించారు ఈ గుమ్మటం నేటి (మే 7వ తేదీ) ఉదయమే అయోవాలో డుబూక్ అనే చోట భూమి మీద దిగింది దీనిని గత రాత్రి మిన్నిసోటా రాష్ట్రంలో శాస్త్రీవద్ద ఒక గని అభూతంనుంచి విడిచి పైకి పంపారు వారు కూచోటానికి ఫైబర్ గ్లాసుతో గండోలాబుట్ట, ఆసనాలు తయారుచేసి గుమ్మటానికి వ్రేలాడగట్టారు

ఈ గుమ్మటం దాదాపు 8 మైళ్ళు ఎత్తుకు వెళ్ళిందన్నమాట ఇందులో వసనించిన శాస్త్రజ్ఞులిద్దరూ ఆ ఎత్తున ఉండే 76డిగ్రీలలోపు శీతోష్ణస్థితిని తట్టుకోటానికి వీలుగా ఆర్కటిక్ రక్షణ దుస్తులు వేసుకొన్నారు గుమ్మటంలో నుంచి దిగేటప్పటికి వీరిద్దరూ బాగా అకలిగొని అలిసిపోయి ఉన్నారు గుమ్మటం నేల వ్రాలగానే వారిద్దరూ గలగలా దిగివచ్చి వేడివేడి కాఫీ పుచ్చుకొన్నారు అనంతరం వెంటనే వారిని విలేఖరుల సమావేశంలో ప్రశ్నించటానికి మినియాపాలిసుకు తీసుకువచ్చారు.

అంతరిక్షంలో వసనించటానికి తాము చేసిన ప్రయత్నం ఫలించినందుకు ఈశాస్త్రజ్ఞులిద్దరూ ఆనందం వెలిబుచ్చారు వారు దిగిన పద్ధతి (తెక్సుబుక్ లాండింగ్)వల్ల తమగండోలాలో ఉన్న అనేక సున్నిత పరికరాలలో ఏవీకూడా ఏమీ దెబ్బతిన లేదని వారు తెలిపారు.

ఈ ఇద్దరిలో మైక్సెల్ వయస్సు 44 సంవత్సరాలు నలుగురు బిడ్డల తండ్రి ఆయన మాట్లాడుతూ, తాము వెళ్ళిన గరిష్ఠ ఎత్తు ప్రదేశంలో నక్షత్రాలు మిణుకు మిణుకు మనని ప్రదేశం ఒకటి ఆకాశంలో చూడామని అన్నాడు కొన్ని నక్షత్రాలను ఎన్నుకొని వాటి ప్రకాశంలో మార్పులను లెక్కవేయటం ఈ ప్రయోగంలో ఈయన చేసిన పనుల్లో ఒకటి.

నక్షత్రాలకూ,చంద్రగ్రహానికీ, తదితర గ్రహాలకు దగ్గరగా వెళ్ళి ఖగోళ శాస్త్రవేత్త ఒకరు పరిశీలనలు జరపటం ఇదే మొదటిసారి.

మైక్సెల్ కూడా సంధ్యాకాలం గురించి గలిగాడు. ఆయన చంద్రగ్రహం ఉపరితలాన్ని దూరదర్శనిలో పరిశీలించాడు. భూమిజ్వాల (గ్లోలను ఫొటోతీశారు గ్రహాలను-ప్రత్యేకించి బృహస్పతి, శుక్ర బుధ గ్రహాలను-పరిశీలించాడు. వాతావరణం కొలతలు తీసుకొన్నాడు

నౌకాదళం తలపెట్టిన అంతరిక్ష గుమ్మట ప్రయోగ కార్యక్రమాల్లో అరవదైన ఈ గుమ్మట ప్రయోగంలో మరొక కొత్తసంగతికూడా మొదటిసారిగా జరిగింది

ఈ శాస్త్రవేత్తలిద్దరూ ఆకాశంలో ఉండగా వారిలో కలిగిన మానసిక పరిణామాలను కొన్నిపరికరాలు గమనించినవి ఈ వివరాలు ఫోన్ ద్వారా వాషింగ్టన్‌లోని నావల్ మెడికల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ లేబొరేటరికి ప్రసారం చేయబడినవి

ఈ లేబొరేటరీవద్ద నావీ వైద్య రక్షణకి చెందిన కెప్టన్ నార్మన్ ఎల్ బార్ ఈ శబ్దాలను స్వీకరిస్తూ గుమ్మటంలో ఉన్నవారి గుండెలు ఎట్లాకొట్టుకొంటున్నదీ, ఉచ్ఛ్వాస నిశ్వాస శబ్దాలు ఎట్లా ఉన్నదీ వారిద్దరు నోటితో అన్నసంగతులూ విన్నారు 12 000 అడుగుల ఎత్తుపైకి పోయిన తరువాతవారు సీసాలలో పట్టుకు వెళ్ళిన ఆక్సిజన్ పీల్చుకొన్నారు.

లేబొరేటరీలోగల కొన్ని పరికరాలు గుమ్మటంలో ఉన్నవారి ఉచ్ఛ్వాస పరిమాణం, నాడీ కనిపెడుతున్నవి. వారి శరీర పరిస్థితులను ఎలెక్ట్రో)-కార్డియోగ్రామ్స్ పరికరాలు కనిపెడుతున్నవి

గుమ్మటంలో ఉన్న శ్రీరాస్, శ్రీ మైక్సెల్ ఇద్దరూ "పరిస్థితులకు తగినట్టుగానే వ్యవహరించినట్టు" కెప్టన్ బార్ తెలిపారు అయితే నాడిమాత్రం కొంచెం ఎక్కువ వేగంగా కొట్టుకొన్నదట అన్ని పరీక్షలకు ఇద్దరూ 'చాల మామూలుగా" తట్టుకొన్నారని శ్రీ బార్ అన్నారు

1957 అక్టోబరు 18వ తేదీన నౌకాదళం స్ట్రాటో-ల్యాబ్ కార్యక్రమం క్రింద రెండవ గుమ్మటం ఇద్దరు మనుష్యులతో పంపినప్పుడు అది 86,000 అడుగులు ఎత్తుకు వెళ్ళివచ్చింది అందులోకూడా శ్రీ రాస్ ఉన్నాడు అది అనధికారిక ప్రయోగం.

69 భాషల్లో మార్క్సు ఏంగిల్సుల రచనల ప్రచురణ

మాస్కో, మే 14

కారల్ మార్క్సు, ఫ్రెడరిక్ ఏంగిల్సులు వ్రాసిన "కమ్యూనిస్టు ప్రణాళిక"సోవియట్ దేశంలో 18,077,000 ప్రతుల్లో 889 పర్యాయాలు అచ్చయింది

శాస్త్రీయ కమ్యూనిజం ప్రబోధకుడు, అంతర్జాతీయ కార్మిక వర్గం యొక్క నాయకుడు అయిన మార్క్సు రచనలు సోవియట్ దేశములో అనేక ప్రతుల్లో అచ్చవుతున్నాయి మార్క్సు తన జీవితాన్ని ధారపోసి అంకితంచేసి వ్రాసిన ఆయన ప్రముఖరచన "పెట్టుబడి" సోవియట్ దేశంలో అనేక లక్షల ప్రతుల్లో అచ్చయింది ఆ గ్రంథం రష్యన్ భాషలోకేగాక, సోవియట్ దేశపు వివిధ జాతుల భాషల్లోకి, ముఖ్యంగా ఆర్మీనియన్, జార్జియన్, బైలోరష్యన్, ఉజ్బెక్, లెట్టిష్, ఉక్రేనియన్ అజర్ బైజాన్ భాషల్లోకి అనువదింప బడింది 1917 మొదలుకొని 1958 వరకు ఈ గ్రంథం మూడు సంపుటాల్లో 188 పర్యాయాలు ప్రధానులు గు భాషల్లో మొత్తం 5 597 000 ప్రతుల్లో ప్రకటింప బడింది

1859 లో ప్రథమంగా జర్మన్ భాషలో ప్రకటింప బడిన "రాజకీయార్థ శాస్త్ర విమర్శ" అనే కారల్ మార్క్సు గ్రంథం సోవియట్ దేశములో 82 పర్యాయాలు అచ్చువేయబడింది ఆయన చారిత్రక రచనలు గూడా సోవియట్ పాఠకలోకానికి సుపరిచితాలే

సోవియట్ పరిపాలనా కాలంలో మార్క్సు, ఏంగిల్సుల రచనలు మొత్తం 71,450 000 ప్రతుల్లో 1955 పర్యాయాలు ప్రచురింప బడ్డాయి అవి 69 భాషల్లోకి అనువదింప బడ్డాయి

లెనిన్ గ్రాడ్‌లోకల్లా అత్యంత పెద్ద పుస్తక ప్రచురణాలయమైన "పెచాత్నీ ద్వోర్" కారల్ మార్క్సు జన్మదినోత్సవ సందర్భంలో మార్క్సు, ఏంగిల్సుల రచనల రెండవ ముద్రణ పదవ సంపుటాన్ని ప్రచురించింది ఈ ముద్రణ యొక్క మొదటి సంపుటం 1954 లో ప్రచురితమయింది ఈ ముద్రణ 29 సంపుటాల్లో (39 పుస్తకాల్లో) ప్రకటింప బడుతున్నది (టాస్)

83-30 లక్షల డాలర్లు ప్రయివేటు సహాయం

1958 లో అమెరికన్ కళాశాలలకు

న్యూయార్క్, మే 14

1957 లో అమెరికన్ కళాశాలలకు, విశ్వ విద్యాలయాలకు దాదాపు 88 కోట్ల 80 లక్షల డాలర్ల నిధులు ప్రయివేటు వ్యక్తులు, సంస్థలు మసకూర్చినట్లు- అమెరికన్ అల్యూమ్నీ కౌన్సిల్, అమెరికన్ కాలేజి ఆఫ్ పబ్లిక్ రిలేషన్సు అసోసియేషన్, విద్యాభివృద్ధి ఆర్థిక సహాయ సంఘం సంయుక్తంగా జరిపిన ఒక పరిశీలన వల్ల తేలింది 1957 లో సమకూరిన మొత్తం నిధులనుబట్టి ఉన్నత విద్యాభివృద్ధికి అమెరికా ప్రయివేటు వ్యక్తుల, సంస్థల సహాయం గత రెండేళ్ళ కంటే రెట్టింపు అయింది అని ఆ పరిశీలన పేర్కొన్నది ప్రైయివేటువృత్తివిద్యా కేంద్రాలకు, సాంకేతిక పాఠశాలలకు సమకూరిన విరాళాలను, గ్రాంట్లను బట్టి గత రెండేళ్ళలోనూ ఎంతో అభివృద్ధి కనబడుతున్నది.

రష్యా చదరంగ ప్రవీణుని విజయం

మాస్కో, మే 14

మిహైల్ బోట్వినిక్ ప్రపంచ చదరంగ పోటీలో ప్రపంచ చదరంగ క్రీడా విజేతఅయాడు సోవియట్ క్రీడా ప్రవీణులు మిహైల్ బోట్వినిక్, వాసిలీ స్మిస్లోవ్ లమధ్య పోటి రెండు నెలలనుండి మాస్కోలో జరుగుతూ వచ్చింది వీరిద్దరూ యీనాటి వుత్తమ ఆటగాళ్ళు అది చదరంగ క్రీడా చరిత్రలో 23 వ ప్రపంచ ఛాంపియన్ షిప్ పోటీ.ఈ తీవ్రమైన పోటీని వివిధ దేశాలలోని లక్షలాది ప్రజలు అతి శ్రద్ధాసక్తులతో గమనించారు

కళలు, శాస్త్రీయ పరిశోధనలు

14,12,000 డాలర్ల ధర్మనిధి

న్యూయార్కు, మే 14

కళలు శాస్త్రీయ పరిశోధన ఫెలోషిప్‌ల నిమిత్తం జూలెస్ హైమ్ వితరణ సంస్థ మొత్తం 14,12,000 డాలర్ల ధర్మనిధి సమకూర్చింది సాంస్కృతిక, శాస్త్రీయ పథకాలకు తోడ్పడే అగ్రశ్రేణి ప్రయివేటు సంస్థల్లో ఇది ఒకటి కలరాడోకు చెందిన కీర్తిశేషులు సెనెటర్ హైమన్ జూలెస్ హైమ్ స్థాపించిన ఈ విద్యావితరణ నిధులు జాతి మత, వర్గ వివక్షత లేకుండా ప్రాథమిక పరిశోధన, సృజనాత్మక కళారంగాలలో అత్యంత సామర్థ్యం ప్రదర్శించే అందరు స్త్రీ, పురుష విద్యార్థులకు ఇవ్వబడుతవి ప్రస్తుతం ప్రకటించిన నిధి 822 మంది అమెరికన్ స్కాలర్లకు ఇస్తారు

ఇసుక భూములకు పంట కాలువ

అల్మా అటా (కజక్‌స్తాన్), మే 14

కజక్ స్తాన్‌లో కజిల్ ఓర్డా పట్టణ సమీపంలో, సిర్ దర్యానదికి ఒక కాలువ నిర్మించబడుతూంది, రాబోవు ఏడాది యీ నదీ జలాలు సుమారు 325 మైళ్ళ పొడవు కాలువగుండా వెళ్తాయి కజిల్ కుమ్ ఎడారిలోని 2,500,000 ఎకరాల ఇసుక పచ్చిక బయళ్ళను ఇరిగేట్ చేస్తుందీ నీరు.

.....

ముఖ్యమంత్రి తిరిగిరాక

హైద్రాబాద్, మే 14

ఢిల్లీ తదితర ఉత్తరదేశ ప్రాంతాలలో పక్షం రోజులపాటు పర్యటించి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేటి ఉదయం హైద్రాబాద్‌కు తిరిగి వచ్చారు

గుజరాత్ విశ్వవిద్యాలయ ఇంటర్ సైన్సు పరీక్షలు

కొన్ని పత్రాలలో తిరిగి పరీక్ష తీసుకొనబడుతుందట

అహ్మదాబాద్, మే 14

ఇంటర్ సైన్సు పరీక్షా ఫలితాల ప్రకటిస్తూ గుజరాత్ విశ్వవిద్యాలయం ఫిజిక్సు కెమిస్ట్రీ, మేథమెటిక్స్‌లో తిరిగి పరీక్షలు జరుపబడగలవని ప్రకటించినది ఇంతకుక్రితం జరుపబడిన ఈ పరీక్షల సందర్భంగా ప్రశ్నా పత్రాలు వెల్లడికావడం కొన్ని వర్గాలు అక్రమ పద్ధతుల అనుసరించడం జరిగినది

పరీక్షలు తిరిగి జరుపబడుతాయని విశ్వవిద్యాలయంచేసిన ప్రకటన విద్యార్థులు మరియు వారి తల్లి దండ్రులలో ఆందోళనను రేకెత్తించినది విశ్వ విద్యాలయం పూర్వపు పరీక్ష పత్రాలు వెల్లడి కావడానికి కారకులయిన వారు పరీక్షలలో అక్రమ పద్ధతులఅవలంబించిన వారిపై చర్యతీసుకొనవున్నది

నాదేశ్యాత్మీయులు

గుత్తా బుచ్చయ్యగారి వెంకటేశంగారమీషా ఏజంటు

టెలిఫోన్ నెం 4941

హైద్రాబాదు, మే 14

120-శేర్లు, వల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం	49-0-0	52-0-0
సెంబర్లు కొ॥	51-0-0	54-0-0
సాంబర్లు కొ॥	59-0-0	62-0-0
సాంబర్లు పా॥	66-0-0	72-0-0
శాకలు	80-0-0	89-0-0
వరంగల్ సాం॥పా॥	70-0-0	75-0-0
కందులు పెద్దవి	43-0-0	47-7-0
కందులు చిన్నవి	39-0-0	41-0-0
మినుములు	53-9-0	54-8-0
సెనగలు		89-0-0
శెల్లం	84-0-0	88-0-0
పెసర్లు కొత్తవి	58-0-0	58-0-0
తెల్లజొన్నలు	82-0-0	84-0-0
పచ్చ జొన్నలు	82-0-0	83-8-0
మిరపకాయలు	180-0-0	184-0-0
పసుపు	48-0-0	50-0-0
వుల్లిగడ్డ కొ॥	7-0-0	11-0-0
చింతపండు కొ॥	34-0-0	40-0-0
చింతపండు పా॥		
నల్లవబువులు	33-8-0	84-0-0
తెల్లనువ్వులు		113-0-0
బోధన్ శక్కర (సం॥18)		109-8-0
పెద్దకందిపప్పు		64-0-0
చిన్నకందిపప్పు	53-0-0	55-0-0
సెనగపప్పు	45-8-0	46-0-0
పెసరపప్పు	75-0-0	85-0-0
మినపపప్పు	73-0-0	75-0-0
బంకపిండి	49 0-0	50-0-0
ఆముదాలు		58-0-0

12 శేర్ల మణుగు

అల్లం	8-0 0	8-8-0
యెల్లిగడ్డ	5-0-0	7-8-0
పల్కు నూనె		15-14-0
ఆలుగడ్డలు		4-12-0

ఈ ప్రకారము యీరోజు అయిదు ధరలు వ్రాయించినాము గిట్టినవన్నీ నకలు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును

12 వ సంయుక్త వారం
బి. ఏ. యస్. ప్రొడక్షన్స్
వెంటబడ్డాడు
కుటుంబ సమేతముగా నేడే వచ్చి చూచి ఆనందించండి

దీపక్ మహల్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.
మరియు రాజరాజేశ్వరి వరంగల్.
[Cima] నవయుగ రిలీజ్.

10 వ సంయుక్త వారము
ఈ యుగములోకల్లా గొప్ప అద్భుతమైన చిత్రం
జెమినివారి
'రాజ్ తిలక్'
(హిందీ)
వేలాది ప్రజలను ఆకర్షించుచున్నది
ప్రభాత్ & మినర్వా
హైద్రాబాదు. సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు 3-15, 9-30 గం॥

మరియు తీరందాజ్ - గుల్బర్గా.
రాజ్‌మహల్ - జాల్నా.
BAHAR

మే 15 గురువారము
ప్రతిరోజు సా॥ 2-30, గం॥ ప్రత్యేక మ్యాటిని
"పరదేశి" (తెలుగు)
తా॥ అంజలి, నాగేశ్వరరావు, రేలంగి
దర్శకత్వం; ప్రసాద్.
దీపక్ మహల్ టాకీస్
(ఫోన్ నెం 2697)
(తగ్గింపు రేట్లు)

విజయవంతమైన 20 వ వారము
ఫిల్మ్‌స్థాన్ వారి
'తుమ్‌సా నహీ దేఖ'
తా॥ పద్మినీకపూర్, అమితా, ప్రాణ్, బి. యం వ్యాస్.
దిల్ షాద్- హైద్రాబాద్.
(Cima) ఫిల్మ్‌స్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

6 వ సంయుక్త వారము.

బ్రాంచీలు:-
[1] పత్థర్ ఘట్టి, [2] ఆబిడ్ సర్కిల్ దగ్గర.
[3] డబీర్‌పుర. [4] వరంగల్.
[5] విజయవాడ.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
చిట్ టెండరు నోటీసు

వరంగలు లోని వరంగలు సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు పి డబ్ల్యు. డి చే 1958 జూన్ 5 తేదీ మధ్యాహ్నం 3 గం వరకు మహబూబాబాదు నుంచి ఇల్లందువరకు 10వ మైలు నుంచి 22 వరకు ఆర్ అండ్ బి డివిజనులో ఖమ్మం జిల్లాలో 2 వ సెక్షనులో రోడ్డు నిర్మించుటకు నిర్ణీత ఫారములో టెండర్లు కోరబడుతున్నవి

టెండరు డాక్యుమెంట్ల కొరకు వరంగలులోని వరంగలు సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు పి డబ్ల్యు. డి నుంచి ఆఫీసు పనిచేయు వేళలలో 22-5-58 నుంచి 4-6-58 వరకు ఎప్పుడైనా దరఖాస్తుతో పాటు రు 24-48 న పైకు చాలానును జతపరచి పంపవలెను ఇందులో అమ్మకం పన్ను కూడా చేరియున్నది ఈ డబ్బు వాపసుచేయబడదు చాలానును డివిజనల్ ఇంజనీరు, పి డబ్ల్యు డి ఆర్ అండ్ బి ఖమ్మంకు 111 ఇతర డెల్లింపులు కింద క్రెడిట్ చేయవలెను టెండరుతోపాటు జమకట్టవలసిన ధరావత్తు డబ్బు రు 11,650లు

టెండర్లు అదేరోజు సాయంత్రం 3 గం 15 ని లకు తెరువబడుతాయి పని పూర్తి కావలసిన గడువు 12 నెలలు

సం. పి. చంద్రరావు
సూపరింటెండింగు ఇంజనీరు,
పి డబ్ల్యు డి వరంగలు సర్కిల్



ప్రకటన

మ॥ రాయారావుపేట, భువనగిరి, తా॥ లో వుండె గుంటోనిభావి, తరీ, కుష్కి నేను, మా అన్న లక్కాకుల నర్సిములు కలసి కొన్నాము. దానిని కవులుకు ఇచ్చుకుంటు ఉంటిమి, మా అన్న చని పోయి 5 సం॥ లు అయినవి. మా వదినగారు నేను సదరు భూమిని కవులుకు ఇదివరకు ప్రకారము ఇస్తూఉంటిమి ఇప్పుడు మా వదిన లక్ష్మమ్మ సగముభాగము తరి, కుష్కి ఇతరులకు అమ్మదలచినట్టు తెలిసినది. నేను ముఖ్యవారసు నుండగా మా వదినగారు ఇతరులకు అమ్మకూడదు. అమ్మదలచిన చో, నల్గురుచెప్పిన ధరకు నేనే కొనటానికి సిద్ధంగా నున్నాను. ఇతరులు ఎవరూకొనగూడదు. జాబితా ప్రకారం ఈ పత్రికవలన తెలిపినాను

లక్కాకుల పర్వతయ్య

కావలెను

తెలంగాణా, రాయలసీమ ఆంధ్ర ప్రాంతాలకు ఆయుర్వేద అనుభవము గల ట్రావెలింగ్, ఏజంట్లు కమీషన్ లేక జీతంలో గాని, డిపాజిటు రు 100/- యివ్వగలవారు కావలెను

CHARIARS,
6997, Raja Mudali Street, Secunderabad

ఆంధ్రప్రదేశ్‌కు ఒకే తంతి తపాల సర్కిల్

ఉండాలని భీమవరం సమావేశం అభ్యర్థన

భీమవరం, మే 14

తంతి తపాలాశాఖ పనివారల సంఘాలసంయుక్తసమావేశం మే11న శ్రీ ఎస్ ఎల్ నరసింహం అధ్యక్షతలో భీమవరంలో జరిగింది

ఏలూరు పోస్టు ఆఫీసుల సూపరింటెండెంటు ఇన్‌కాల్ హుసేన్ ప్రారంభోత్సవం చేశారు

అఖిలభారత తపాలాపనివారిసంఘ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీఎల్ సత్యనారాయణరెడ్డి ప్రసంగించారు ఆంధ్రప్రదేశుకు ప్రస్తుతంవలె రెండుగాక ఒకేతంతి తపాలా సర్కిల్ ఉండాలని ఈసమావేశం ఒకతీర్మానంలో కోరింది

టెలిగ్రాఫ్స్ సీనియర్ డివిజనల్ ఆఫీసర్ శ్రీరామమూర్తి కూడ ప్రసంగించారు (ఎ ఎన్ ఎస్.)

పాకిస్తానీ సైకిల్ దొంగ పట్టుబడి

పూనా, మే 14

నగరంలో అనేక సైకిళ్ళను అపహరించిన ఆరోపణలపై మహ్మద్ ఇక్బాల్ అనే ఒక పాకిస్తానీయుని పూనా పోలీసులు యిక్కడ అరెస్టు చేశారు

అతడు దొంగిలించినట్లు చెప్పబడే 24 సైకిళ్ళలో పదింటిని పోలీసులు వశపర్చుకొన్నారు

ఇక్బాల్ తండ్రి, సోదరుడు పాకిస్తాన్‌లో ఉన్నారు అతడు "ఋణదానాన్ని వసూలు చేయడానికై" బొంబాయి వచ్చాడు తన వీసా పరిమితి అయిపోయిన తరువాతకూడా అతడు యిక్కడ ఉండి పోయాడు

అతడు ముందు నాసిక్ వెళ్ళి అక్కడనుండి పూనాకువచ్చి సైకిళ్ళను అపహరించడం ప్రారంభించాడని పోలీసులు పేర్కొన్నారు అతనికిళ్ళు వివిధ పేర్లతో ఎగుమతి అయ్యేవి

అధికాహారోత్పత్తి కృషి

మౌంటు ఆబూ సమావేశంలో సూచనలు

న్యూఢిల్లీ, మే 14

ప్రజాసంస్థల ఇతోధిక తోడ్పాటు, ఆహారోత్పత్తుల పెంపుదలను ప్రోత్సహించే చర్యలు మే 20 నుంచి 24 వరకూ మౌంటు ఆబూలో జరుగనున్న సమాజ వికాస కార్యక్రమ వ్యవహారాల వార్షిక మహాసభలో చర్చకు వస్తాయి

జాతీయ, సమాజ, వికాస కార్యక్రమ ప్రాంతాలలోని ప్రతి గ్రామంలోను అధికాహారోత్పత్తి కృషి లక్ష్యాలు సాధించడానికి రెండుముఖ్య ప్రతిబంధకాలు ఏర్పడ్డాయి రైతులకు తగిన ప్రోత్సాహాన్ని కల్పించడంలో కార్యక్రమ నిర్వాహక శాఖకృషిలోపం మేలురకం విత్తనాలు, రసాయనిక ఎరువులు, పనిముట్లు, పరపతి సౌకర్యాలు కల్పించడంలో విలంబనయిందుకు ముఖ్యకారణాలు

ప్రస్తుత పరిస్థితులలో స్వయం సహాయం స్థానిక సంపదల సద్వినియోగం అధికాహారోత్పత్తికి అతిముఖ్యమైనవి మద్రాసు రాష్ట్రంలోని ప్రతి గ్రామంలోనూ విత్తనాల పెంపుదల సంఘాలున్నాయి ఈ సంఘాలు విత్తనాలు ఉత్పత్తిని ఎక్కువచేసి, సభ్యులకు యితర రైతులకు వాటిని పంపిణీ చేస్తున్నాయి

ప్రభుత్వ సంస్థలు, ప్రజాసంస్థల పాత్ర

ఆధునిక వ్యవసాయ విధానాలను, గ్రామ సహాయకులకు, రైతులకు వ్యవసాయ విస్తరణ శాఖలవారు తెలియజేయాలి అధికాహారోత్పత్తి ప్రణాళికల విలువలను తెలుపుతోడానికి కృషి జరగాలి

పంచాయితీలు, సహకారసంఘాలు గ్రామ సహాయకులకు ఉత్పత్తి విషయంలో ప్లానింగ్, నిర్వహణ, అజ్మాయిషీ అధికారాలను యివ్వాలనీ, వ్యవసాయాభివృద్ధి కృషికి రైతు నాయకుల నిర్ణయం మొదలైనవి జరగాలి

గ్రామాలలో ఉత్పత్తి సంఘాలు

గ్రామాలలో ఉత్పత్తి సంఘాల స్థాపన, లేక పంచాయితీలు, సహకార సంఘాలు ప్రతినిధులు, గ్రామసహాయకులుగల కమిటీలు యీ విషయంలో విశేషంగా తోడ్పడతాయి రైతులను ప్రోత్సహించడానికి ఎక్కువ పంట పండించిన వారికి బిరుదులు, యోగ్యతా పత్రాలు బహూకరించబడుతాయి

తెగుళ్ళను నిరోధించే శక్తిగల కొత్తరకం బెండ విత్తనాలు

న్యూఢిల్లీలోని భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థలోని వృక్షశాస్త్ర విభాగంవారు తెగుళ్ళను నిరోధించగల అనేకరకాల బెండవిత్తనాలను తయారుచేశారు ఈ కొత్తరకం విత్తనాలు ప్రయోగదశ చివరి ఘట్టంలో ఉన్నాయి 1959వ సంవత్సరం పంటకాలానికి ఈ విత్తనాలు రైతులకు అందచేయబడతాయి

ఒంటరిగ ఉన్న స్త్రీహత్య దొంగతనం

విశాఖపట్నం, మే 14

నర్సింపట్నం తాలూకా కాపగుంట గ్రామంలో ముసలమ్మ అనే స్త్రీ యింటిలో మే 12వ తేదీ రాత్రి పలుగురు దొంగలు ప్రవేశించి ఆమెను హత్యచేసి రు 500ను అపహరించారు ఆ యింటిలో ఆమె ఒక్కతే ఉన్నది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

ఎగువ సభ అభ్యర్థుల నిర్ణయం

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుల వారికి విజ్ఞప్తి

మామకోట, మే 13

శ్రీ డాక్టర్ వి గోపాలరావుగారిలా తెలుపుచున్నారు

ఎగువసభకుఅభ్యర్థుల నిర్ణయంజరుగుచున్నది ఈసారి నిర్ణయంలో మురాకు సంబంధించిన వ్యక్తుల నియామకము చేయక వర్గరాహిత్యముగా చూచి నిర్మాణ కార్యకర్తలను నియమించవలెను ఎందుకనగా కాంగ్రెసునాయకులు సంస్థలో పార్టీలు, ముఠాలు, కులతత్వము తీసివేస్తామని అంటువుంటారు ఆచరణలో మాత్రము అవి సమసిపోలేదు పైగా మొన్న జరిగిన కాంగ్రెసు ఎన్నికల తర్వాత ఇవి పెచ్చు పెరిగిపోయినట్లు తెలియుచున్నది నూతన అధ్యక్షులగు మీరు ఇట్టివి తీసివేసి సంస్థను ప్రతిష్ఠితముగా చేస్తామని ప్రకటించినారు దానికి నిదర్శనము ఎగువసభ అభ్యర్థుల నియామకములో కనుపించగలదు ప్రస్తుతము కాంగ్రెసులో పార్టీలు, ముఠాలు, మరియు పైరవిచేయు శక్తి గలవారికే పదవులు లభించుచున్నవి పైశక్తి లేనివారు కాంగ్రెసులో ఎంత కాలమునుంచి పని చేయుచున్నా వారిని విచారించే నాయకులు కనిపించుటలేదు కాంగ్రెసుపై విశ్వాసము లేకున్నా తమ అధికార ప్రాబల్యము కోసము కొంతమంది తమ ఆర్థిక అంగబలముచే కాంగ్రెసులో ప్రవేశించి అచిరకాలములోనే నాయకులైపోవుచున్నారు అట్టి నాయకులు మంత్రి వెంట పర్యటనచేయుచు తమను బలపరిచే వ్యక్తులనే కమిటీలలో నియామకము చేయుచున్నారు పోనివారికైన సంస్థపై భక్తివిశ్వాసము కలదా అంటే సున్న ఉదాహరణకు గాంధీ జయంతి అంటే అయిష్టత వెలిబుచ్చుతారు ప్రదేశ కమిటీఎన్నికలు వచ్చితే ఎంతో సంతోషముతోవ్యయపరిచి పనిచేస్తారు వీరికి ఖద్దరు అన్నా, అహింస అన్నా నమ్మకములేదు ఈమాదిరి కాంగ్రెసు కార్యకర్తలు పదవులలోనికి వస్తూవున్నారు ఈ విషయమంతా అధ్యక్షులవారు విచారించి ఎట్టి పార్టీతత్వం లేని కాంగ్రెసుపై విశ్వాసము గలవారిని అధికార అనధికార పదవులలో నియామకము అగునట్లు చూడవలెను ఎగువ సభ అభ్యర్థుల విషయములో ఇట్టి దోషములురాకుండా తాలూకా కార్యకర్తల సమావేశములు జరిపి వారి అభిప్రాయములో అభ్యర్థుని నియామకము చేయగలందుకు కోరుచున్నాను

ఇండోనీషియా మాజీ ప్రధాని అరెస్టు?

తిరుగుబాటుదార్లకు తోడ్పడుతున్నారని 13 గురి అరెస్టు

జాకార్తా, మే 14

జాకార్తా మిలటరీ గారిసన్ ప్రతినిధి ఒకరు ఇండోనీషియాతిరుగుబాటుదార్లకు పనిచేస్తున్న నేరాలపై 13 గురిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు అరెస్టయినవారిలో కొందరు ప్రముఖవ్యక్తులున్నారని ఆ ప్రతినిధి చెప్పారు కాని వారిపేర్లను వెల్లడించలేదు అందు మాజీ ప్రధాని హాలిం ఉన్నారనే వార్తల్ని ఆయన ధృవపరచనూ లేదు, ఖండించనూ లేదు

గతవారంలో అరెస్టు చేయబడిన విదేశీయుల్ని పూర్తిగా విచారించడం జరిగిందని ఆ ప్రతినిధి అన్నారు

శ్రీ అచ్యుతరెడ్డి గారికి సన్మానం

మహబూబ్‌నగరం, మే 14

8-5-58 సాయంత్రం ఐదు గంటలకు భారత్‌టాకీస్ మహబూబునగరంలో శ్రీ కె సిద్ధలింగప్పగారి అధ్యక్షతలో మర్చంట్స్ అసోసియేషన్ మహబూబునగరం పక్షమున శ్రీ కె అచ్యుతరెడ్డిగారు తెలంగాణ రీజినల్ కమిటీకి అధ్యక్షులుగా ఎన్నికైనందులకు తమ సంతోషమును తెలియపరచుటకు గంజ్‌లోని వర్తకులు మరియు పౌరులతో కూడుకొనిన ఒక సమావేశము జరిగెను మదన్‌లాల్ అగర్‌వాల్ అసోసియేషన్ అధ్యక్షులు రీజినల్ కమిటీ అధ్యక్షులవారినిపుష్పమాలతో అలంకరించిరి టి రామచంద్రయ్య అసోసియేషన్ కార్యదర్శిగారు సన్మానపత్రము సౌసంగిరి శ్రీ శర్మగారు ఆంగ్లభాషలో అహ్వానపద్యములను వినిపించిరి తరువాతమామేనల్ కమిటీ అధ్యక్షులవారు సరళిశములో ఉపన్యసించుచు తెలంగాణా ప్రజానీకముయొక్క సహకారముండిన వారియొక్క రక్షణలను రక్షించగలను అని హామీఇచ్చిరి అసోసియేషన్ పక్షమున ఒక విందు ఏర్పాటు చేయబడెను

8-5-58న 4 గం లకు సాయంత్రం మండల కాంగ్రెసు కార్యాలయము మహబూబునగరము కె. అచ్యుతరెడ్డిగారు అధ్యక్షులు తెలంగాణ రీజినల్ కమిటీకి అధ్యక్షులుగా ఎన్నికయైనందులకు సన్మాన సమావేశము జరుపబడెను టి రామచంద్రయ్య మండల కాంగ్రెసు అధ్యక్షులు రీజినల్ అధ్యక్షులవారికి పుష్పమాలను సమర్పించిరి ఈ సమావేశములో రీజినల్ కమిటీ అధ్యక్షులవారు మరియు కె. సిద్ధలింగప్పగారు మాట్లాడిరి అల్పాహార విందుతో సమావేశము ముగిసెను

కాశ్మీర్‌లో యాత్రిక సౌకర్యాలు

ఈయేడాదితీసుకుంటున్న చర్యలు

హైదరాబాద్, మే 14

ఈసంవత్సరం కాశ్మీరు వెళ్ళదలచుకొన్న యాత్రికులకు అక్కడ అనేక సదుపాయాలు కల్పించబడుతాయి డాక్ బంగ్లాలు, విశ్రాంతి మందిరంలో కొత్తగా అనేక వసతులు కల్పించబడడమే గాకుండా మరికొన్ని భవనాలు కూడా నిర్మించబడినవి అవసరమైనప్పుడు అదనపు వసతి సౌకర్యముండునట్లుగా స్విస్ రకపు గుడిసెలు నిర్మించబడినవి రైల్వే శాఖవారు పఠాన్‌కోట్‌కు రియాయతీ రిటర్న్ టికెట్లు జారీ చేస్తారు పఠాన్‌కోట్‌నుంచి శ్రీనగరుకు రోడ్డుప్రయాణం చేసేవారికి కూడా ఇట్టి సౌకర్యాలు కల్పించబడినవి ఢిల్లీ శ్రీనగరుల మధ్య ప్రతిరోజు వారానికి రెండు పర్యాయాలు వారానికొకసారి ప్రకారం విమాన సర్వీసుకూడా కలదు

కాశ్మీరులోయలో స్పోర్ట్సు సౌకర్యాలుఇప్పుడుఅభివృద్ధి పరచబడినవి పఠాన్ బోట్ల వర్గీకరించబడి, వాటి రేట్లను టూరిజం డిపార్టుమెంటు ఒక స్థిరీకరించినది విద్యుత్, పిండి,వంట చెరుకు తప్ప ఇతర అవసర పదార్థాలన్నిటిపైన రేషను ఎత్తివేయబడినది

ఇలాంటి సౌకర్యాలున్నందువల్ల కాశ్మీరులో కాలాన్ని ముచ్చటగా వెళ్ళబుచ్చవచ్చును. ఇతర వివరాలను శ్రీనగరులోని టూరిజం డైరెక్టరు నుంచి పొందవచ్చు.

స్వేచ్ఛలేని వ్యక్తినుండి ఎక్కువగా ఆశించలేం

వ్యక్తిహక్కుల రక్షణకే శాసనాలు అవసరమని చాండ్లర్

మద్రాసు, మే 14

ఓక్లహామా ప్రధాన న్యాయమూర్తి వైఫే చాండ్లర్ స్వాతంత్ర్యాన్ని గురించి ప్రసంగిస్తూ నాగరిక సమాజములో శాసనం అవసరమనీ, వ్యక్తిహక్కుల పరిరక్షణకూ సమాజంలోని వ్యక్తుల్ని క్రమీకరించడానికి అవి అవసరమనీ అన్నారు

స్వేచ్ఛగా ఆలోచించడానికి, స్వేచ్ఛగా విద్య పథకం వేసుకోడానికి మనకి స్వాతంత్ర్యంలేకుంటే అవతలి వాండి ఎక్కువగా ఏమీ ఆశించకూడదని ఆయనన్నారు

ఈస్వాతంత్ర్యాన్ని ఆయన అనుభవించడానికిగాను అతనికొన్ని గ్యారంటీల నివ్వాలన్నారు

ఏదేశంలోగాని నేరం చట్టాల సంఖ్యను హెచ్చించే ఉద్దేశంతో శాసనాలు ఎక్కువ చేయబడవని ఆయనన్నారు

రహదార్ల శాఖామాత్యులు శ్రీ యం నరసింగరావు యీనెల 16న కారులో బయలుదేరి కరీంనగరు వెంకటాపూరు, అరింద, మంథెనలలో పర్యటించి 17వ తేదీ రాత్రి ఎపికు వస్తారు

మోటార్ వర్కర్ల సత్యాగ్రహ ఉపసంహరణ

గుంటూరు, మే 14

చిలకలూరిపేట మోటార్ వర్కర్ల యూనియన్ వారు గత రోజుల నుండి జరుపుతున్న సత్యాగ్రహం ఉపసంహరింపబడి తొలగించబడిన డ్రైవర్‌ను తిరిగి పనిలోనికి తీసుకొనేందుకు అంగీకారం కుదిరినది

ఈసత్యాగ్రహ సందర్భంలో అరెస్టు చేయబడినముగ్గురు ట్రేడ్ యూనియన్ నాయకులు విడుదల చేయబడినారు సూర్యనారాయణ అనుగాతనునిరశన దీక్షను వదిలారు

వెనుకబడిన జాతులు, వాల్మీకి సంఘ మహాసభ

కోవెలకుంట్ల, మే 14

కోవెలకుంట్లతాలూకా వెనుకబడిన జాతులు మరియు వాల్మీకిసంఘ మహాసభ ది 20-5-58 తేది మంగళవారం నాడు బనగానిపల్లె తాలూకా సింగనపల్లె గ్రామమున సాయంత్రం సుమారు 4 గంటలకు జరుపబడును పై సభకు ఆంధ్రప్రదేశ్ వాల్మీకిసంఘఅధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ వెనుకబడినజాతులసంఘ ప్రధాన కార్యదర్శిగారు అగు శ్రీ యం శేషన్న బి ఆం గారు అధ్యక్షత వహింతురు రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గసభ్యులు మరియు కర్నూల్ జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డిగారు సభను ప్రారంభింతురు (1) శ్రీఎస్ నాగప్ప మాజీ ఎం ఎల్ ఎ. మరియు మాజీ ఎం. పి (2) బి చంద్రప్ప వాల్మీకి సంఘ ప్రధాన కార్యదర్శి (3) బి ముసెప్ప మునిసిపల్ కౌన్సిలర్ (ఆదోని) (4) బడెన్న ఆదోని వాల్మీకి సంఘ అధ్యక్షులు (5) బి రామన్న జిల్లా యాదవసంఘ ప్రధాన కార్యదర్శి మొదలైనవారు ఉపన్యసింతురు

మంత్రి శ్రీ జె వి పర్యటన

హైదరాబాద్, మే 14

ఇరిగేషన్ మంత్రి శ్రీ జె వి నర్సింగరావు మే 15 వ తేదీ రాత్రి బయలుదేరి ద్రోణాచలం, గూటి, అనంతపురం, పెన్నార్ భైరవాని తిప్ప, ఎగువపెన్నారు ప్రాజెక్టు గుట్లూరు, చెన్నరాజేశ్వరిగుడి ప్రాజెక్టు, కలికిరి, పించ ప్రాజెక్టు, సిద్దలగుడి ప్రాజెక్టు, కడప, దిగువ సాగిలేరు ప్రాజెక్టు, నెల్లూరులలో పర్యటించి మే 20 వ తేదీ ఉదయం హైదరాబాద్‌కు తిరిగివస్తారు

ప్రభుత్వం లేని వ్యవస్థ స్థాపనకు వినోబాజీచే మూడు దళల సూచన

సంగ్లీ, మే 14

ఆచార్య వినోబాభావే నిన్న యిక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ చివరకు ప్రభుత్వం నశించిపోతుందని చెప్పిన కార్ల్ మార్క్స్‌కు జోహార్లు అర్పించారు అయితే ఆయన యితర సిద్ధాంతాలు కొన్ని మొత్తం అన్ని దేశాలూ కమ్యూనిజం క్రిందికి వచ్చేవరకూ అట్టి పరిజ్ఞానాన్ని నిలిపి ఉంచడానికి దోహదంచేసేవిగా ఉన్నవని వినోబా అన్నారు

ప్రభుత్వం ఏ దళల ద్వారా రద్దయిపోవాలో నిర్ణయించి త్వరగతిని కార్యక్రమాన్ని అమలు జరపాలని వినోబా అన్నారు

ముందుగా విద్యను ప్రభుత్వ కంట్రోలునుండి తొలగించాలనీ, ఒక పాఠ్య ప్రణాళికను రూపొందించి, దాని అనుసరించే స్వేచ్ఛ ప్రజలకుండాలని ఆయనన్నారు గ్రామరాజ్యాన్ని, ప్రత్యక్షప్రజాస్వామ్యాన్నీ నెలకొల్పడం ద్వారా భూమి సమస్య పరిష్కారానికి పూనుకోవాలనీఆయన అన్నారు ప్రజల దేశభిమానాన్ని పొందగల శాంతి సేనల్ని ఏర్పాటు చేయడంద్వారా అంతర్గత శాంతి భద్రతల్ని పరిపోషించే కార్యతను ప్రజలు స్వీకరించాలి

ఈ పథకాలవలన మన రక్షణ వ్యయం తగ్గిపోతుంది రక్షణ వ్యయం తగ్గనిదే ప్రజాభ్యుదయపథకాల్ని ఎక్కువగా చేపట్టలేమనివినోబా అన్నారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

చిట్ టెండరు నోటీసు

వరంగలులోని వరంగలు సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు పి డబ్ల్యు డి చే వరంగలులో గవర్నమెంటు టెలియినింగు కాలేజి అండ్ టెట్ హౌసెస్ కొరకు భవనము నిర్మించు పనికి నిర్ణీత ఫారములో 9-6-1958 మధ్యాహ్నం 3 గం - భారతీయ కాలమానం - వరకు సీలు వేయబడిన టెండర్లు కోరబడుతున్నవి

టెండరు డాక్యుమెంట్లను వరంగలులోని వరంగలు సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు పి డబ్ల్యు డి నుంచి ఆఫీసు పనిచేయు వేళలలో 23-5-58 నుంచి 6-6-1958 వరకు ఎప్పుడైనా రూ 12-24 న పై చాలాను దాఖలుచేసి పొందవచ్చును ఈ చాలానులో అమ్మకంపన్ను చేరియున్నది చాలాను డబ్బు వాపసు చేయబడదు చాలానును వరంగలు, వరంగలు సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు పి డబ్ల్యు డి కి Xiii (డి) నేల్సు టాక్సు '111 ఇతర చెల్లింపులు' కింద క్రెడిట్ చేయవలెను ప్రతి టెండరుతో XXXIX సివిల్ వర్క్సు 111 ఇతర చెల్లింపులకింద రూ 4055 లు డిపాజిటు చేయవలెను

టెండర్లు అదేరోజు సాయంత్రం 3 గం 15 ని లకు తెరువబడుతాయి

పని పూర్తికావలసిన గడువు 12 నెలలు

స. పి. చంద్రరావు

సూపరింటెండింగ్ ఇంజనీరు, పి డబ్ల్యు. డి
వరంగలు సర్కిలు

గోలకొండ పత్రిక

చందా రేట్లు

సంవత్సరమునకు	రు. 27 లు
అర్ధ సంవత్సరముకు	రు 14/-
మూడు నెలలకు	రు. 7/-
ఒక పత్రిక వెల	7 నయా పైసలు

మూడు నెలలకు తక్కువ కాలమునకు చందా తీసికొనబడదు

మేనేజరు
గోలకొండ పత్రిక.

సవరణ

నాగార్జునసాగర్ డామ్ వద్ద పెద్దవాగునుండి బ్లాకెక్స్ బ్యాచింగ్ ప్లాంటుకు మరియు క్రష్షింగ్ ప్లాంటుకు ఇసుక సప్లయిచేయుట విషయమై 28-4-1958 తేది గోలకొండ పత్రికలో ప్రకటించబడిన టెండరు నోటీసు ననుసరించి ఇందుమూలముగా తిరిగి తెలియచేయునదేమనగా సదరు టెండర్లను రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండియే గాక ఇటువంటి పనులలో వారికుగల యోగ్యతాపత్రములు ద్రవ్యసాధనములు మరియు అనుభవము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెటీరియల్ డివిజన్ వారికి ముందుగా తెలియపరచి వారిని తృప్తిపరచి వారినుండి టెండరు షెడ్యూల్సును పొందిన ఇతర కంట్రాక్టర్లనుండి కూడ స్వీకరించబడును.

(Sd) X X X
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్
మెటీరియల్ డివిజన్

అద్భుతమైన 7 వ సంయుక్త వారము
సెరఫిమ్ పిక్చర్స్ వారి
జిందగి - య - తూఫాన్

తా॥ నూతన్ - ప్రదీప్‌కుమార్ - జానీవాకర్ - యాకుబ్ - ఓంప్రకాశ్.

దర్శకత్వం నక్షాబ్. సంగీతం నాషాద్

జమ్‌ఖుడ్ మహల్ - హైదరాబాద్

Cima అమర్ పిక్చర్స్ రిలీజ్

రేపే సా॥ 2-30 గం॥ బ్రహ్మాండమైన విడుదల.

ప్రేమ సాహసములతో కూడిన భయంకరమైన గాథ

ఆనందకరమయిన సంగీతము, మెరుపులవంటి నృత్యములు

నేషనల్ టాకీ డిస్ట్రిబ్యూటర్స్ సమర్పించు

శివకామినివారి

"వీరఖడ్గం"

[తెలుగు]

నటవర్గము ఎమ్ జి, రామచంద్రన్, టి. ఆర్. రాజకుమారి, బి. ఎస్ సరోజ, ఇ, వి సరోజ, టి ఎస్, బాలయ్య, అంగముత్తు, చంద్రబాబు, వెంకటాచలమ్.

దర్శకత్వము రాగన్న & చమ్రియా రిలీజ్

సంగీతము ఆరుద్ర.

కమల్ - హైదరాబాద్ Trupix

అజంతా - సికింద్రాబాద్

నేడే సా॥ 2-30 గం॥ బ్రహ్మాండమైన విడుదల.

ఫిలిం ఇండియా కార్పొరేషన్ వారు

సమర్పించు సంగీత ప్రధాన చిత్రం

సోనె - కి - చిడియా



తారాగణం నూతన్, బాలరాజ్ సహాని, తలత్, ధూమల్, అల్తాఫ్, ప్రతిమాదేవి, కుంకుం.

సంగీతము ఓ. పి. నాయర్,

దర్శకత్వం షాహిద్ లతీఫ్. ఎడిటర్: షాహిర్ (పైసాఫేమ్)

అశోక్ & మనోహర్

హైదరాబాదు. సికింద్రాబాదు.

Trupix విజయ రిలీజ్.

Edited, Printed and Published by N. Narotham Reddy M A for the Golkonda Publications Ltd at the Golkonda Patrika Press Hyderabad (A·P)